విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 319 | శుక్రవారం 3 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 319 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 3 FRIDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00

## భూ సమస్యలపై 1.8 లక్షల అర్జీలు వచ్చాయి: మంత్రి అనగాని

అమరావతి: గత వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాల వల్ల రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూ సమస్యలు ఉత్పన్నమయ్యాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. రెవెన్యూ సదస్సు లకు వస్తున్న వినతులే దీనికి ఉదాహరణ అని చెప్పారు. భూ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 1.8 లక్షల అర్జీలు వచ్చాయని తెలిపారు. 13 వేల ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారాలు చూపామని చెప్పారు. రెవెన్యూ సదస్సులకు ఇప్పటి వరకు 6 లక్షల మంది హాజరయ్యారని తెలిపారు. ఆర్వోఆర్ లో తప్పులపై లక్షకు పైగా ఫిర్యాదులు వచ్చాయని వెల్లడించారు. భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని తెలిపారు.



## విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి,:**విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులను పట్టాలెక్కించేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. 66 కి.మీ మేర విజయవాడ మెట్రో, 76.90 కి.మీ మేర విశాఖ మెట్రో ప్రాజెక్టులు చేపట్టేందుకు ఇప్పటికే డిపిఆర్ లు ఆమోదించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల అంశంపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. మెట్రో ఎండి రామకృష్ణారెడ్డి ప్రజెంటేషన్ ద్వారా మెట్రో ప్రాజెక్టు స్థితిగతులను వివరించారు. 2017లో వచ్చిన కొత్త మెట్రో పాలసీ ప్రకారం మన రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టులకు ఫండింగ్ మోడల్స్ పై ముఖ్యమంత్రి చర్చించారు. 2017 వరకు 100 శాతం నిధులు కేంద్రం భరించే విధానం లేదు. అయితే 2017 పాలసీ ప్రకారం 100 శాతం ఈక్విటీ కేంద్రమే చెల్లిస్తూ కోల్ కత్తాలో 16 కి.మీ మేర ప్రాజెక్టు చేపట్టారు. రూ.8,565 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, రైల్వే శాఖలు కోల్ కత్తా ప్రాజెక్టును చేపట్టాయి. ఇదే తరహాలో ఏపీలో కూడా మెట్రో పాజెక్టులు చేపట్టే అంశంపై కేంద్రంతో చర్చించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందని సిఎం అన్నారు. ఆ చట్ట ప్రకారమయినా. ..లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర సాయం చేయాలన్నారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు

**రెండు చోట్లా డబుల్ డెక్కర్:** విశాఖ, విజయవాడలలో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నారు. హైవే ఉన్న చోట్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో ప్రాజెక్టును నిర్మిస్తారు. ఈ విధానంలో కింద రోడ్డు దానిపైన ఫ్లైవోవర్ ఆపైన మెట్రో వస్తుంది. విశాఖలో మొదటి స్టేజ్ లో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కి.మీ, గాజువాక నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్ వరకు 4 కి.మీ డబుల్ డెక్కర్ మోడల్ లో మెట్రో నిర్మించనున్నారు. అలాగే విజయవాడలో రామవరప్పాడురింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కి.మీ డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపడతారు. ఇప్పటికే ఈ తరహా మోడళ్లు పలు నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. కాబట్టి మన రాష్ట్రంలోనూ ఈ తరహా నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. కేంద్రంతో త్వరతి గతిన సంప్రదింపులు పూర్తి చేసి మెట్రో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 4 ఏళ్లలో రెండు నగరాల్లో మెట్రో సేవలు అందుబాటులోకి వచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రులు నారాయణ, బిసి జనార్ధన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 8న విశాఖకు రానున్న మోదీ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారు. ఈ టూర్ కు సంబంధించి ప్రధాని కార్యాలయం ఏపీ అధికారులకు సమాచారం అందించింది. ఈ నెల 8న ప్రధాని మోదీ విశాఖపట్నంలో ల్యాండ్ అవుతారని, అక్కడి నుంచి నేరుగా ఆంధ్రా యూనివర్సిటీ చేరుకుంటారని తెలుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రధానికి స్వాగతం పలుకుతారని అధికారులు తెలిపారు. ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధానితో పాటు వారు కూడా ఏయూ చేరుకుంటారని వివరించారు. అక్కడి నుంచే ప్రధాని మోదీ ఏపీలోని పలు ప్రాజెక్టులకు వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని సమాచారం.ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు, రైల్వేజోన్ పరిపాలన భవనాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు మోదీ వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే బహిరంగ సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ లతో కలిసి మోదీ పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొంటారు. ఈమేరకు విశాఖ అధికారులకు పీఎంవో నుంచి సమాచారం అందిందని, అవసరమైన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారని సమాచారం.

## భారత్‌తో సంబంధాలపై బంగ్లాదేశ ఆర్మీ చీఫ్ ఏమన్నారంటే..!



న్యూఢిల్లీ: భారత్, బంగ్లాదేశ్ ల మధ్య సంబంధాలు నానాటికీ దిగజారుతున్నాయి. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయన తర్వాత పరిస్థితి నానాటికీ దారుణంగా తయారవుతోంది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్ తో బంగ్లాదేశ్ సంబంధాలను పెంచుకుంటోంది. జరుగుతున్న పరిణామాలు భారత్ కు ఆందోళనకరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ తో సంబంధాలపై బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకీర్ ఉజ్ జమాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ కు ఇండియా అత్యంత ముఖ్యమైన పొరుగు దేశమని ఆయన అన్నారు. ఎన్నో రకాలుగా ఇండియాపై బంగ్లాదేశ్ ఆధాపడి ఉందని చెప్పారు. రెండు దేశాల మధ్య ఇచ్చిపుచ్చుకునే సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఈ సంబంధాలు న్యాయం, సమానత్వంపై ఆధారపడి ఉన్నాయని చెప్పారు. ఈ సూత్రాల ఆధారంగానే భారత్ తో బంగ్లాదేశ్ సంబంధాలను కొనసాగిస్తుందని తెలిపారు. భారత్ కూడా బంగ్లాదేశ్ నుంచి పలు సౌకర్యాలను పొందుతోందని వకీర్ అన్నారు. పెద్ద సంఖ్యలో భారత్ ప్రజలు బంగ్లాదేశ్ లో అధికారికంగా, అనధికారికంగా పని చేస్తున్నారని చెప్పారు. మెరుగైన వైద్యం కోసం బంగ్లాదేశ్ ప్రజలు భారత్ కు వెళుతుంటారని చెప్పారు. భారత్ కు చెందిన అనేక వస్తువులను తాము కొనుగోలు చేస్తుంటామని తెలిపారు. భారత్ వ్యూహాత్మక ప్రయోజనాలకు విరుద్ధంగా బంగ్లాదేశ్ వ్యవహరించదని చెప్పారు. బంగ్లాదేశ్ ప్రయోజనాలకు అనుకూలంగానే భారత్ వ్యవహరించాలని అన్నారు. శాంతియుత ఎన్నికల కోసం బంగ్లాదేశ్ ప్రజలు ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు బంగ్లాదేశ్ ఆర్మీ సహకరిస్తుందని తెలిపారు.

## కోటిమంది కార్యకర్తల బీమాకు అవగాహన ఒప్పందం: మంత్రి నారా లోకేశ్

*యునైటెడ్ ఇండియాతో పార్టీ తరపున లోకేశ్ ఎంఓయూ*
*జనవరి 1 నుంచే ఇన్సూరెన్స్ కవర్ అయ్యేలా ఒప్పందం*
*కోటిమంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో రూ.42 కోట్లు చెల్లించిన పార్టీ*
*ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా*



అమరావతి: ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా జరుగుతున్న విషయం తెలిసిందే. మరికొన్ని రోజుల్లో సభ్యత్వ నమోదు చారిత్రాత్మక మైలురాయిని చేరుకోబోతున్న నేపథ్యంలో కోటిమంది కార్యకర్తలకు ప్రమాద బీమా కల్పించేలా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఇన్సూరెన్స్ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఈమేరకు మంత్రి లోకేశ్, యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, ప్రాగ్మ్యాటిక్ ఇన్స్యూరెన్స్ బ్రోకింగ్ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. కోటిమంది కార్యకర్తల కోసం ఒకేమారు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం రాజకీయ పార్టీల చరిత్రలో ఇదే ప్రథమం. ఒప్పందం ప్రకారం 2025 జనవరి 1 నుంచి 2025 డిసెంబర్ 31 వరకు కోటిమంది కార్యకర్తల బీమా కోసం తొలివిడతలో రూ.42 కోట్లు పార్టీ చెల్లించింది. వచ్చే ఏడాది కూడా దాదాపు ఇదే మొత్తంలో ప్రీమియం సొమ్మును పార్టీనే చెల్లిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. కార్యకర్తల సంక్షేమనిధి సారథిగా యువనేత నారా లోకేశ్ బాధ్యతలు చేపట్టాక కేడర్ సంక్షేమమే లక్ష్యంగా విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఇప్పటి వరకూ రూ.138 కోట్లు ఖర్చుచేశారు. గత ప్రభుత్వంలో కేసుల్లో ఇరుక్కున్న కేడర్ కోసం న్యాయవిభాగాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రమాదాల్లో దెబ్బతిన్న కార్యకర్తలను ఆదుకునేందుకు కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేశారు. మృతిచెందిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్‌తో పాటు కృష్ణా జిల్లా చల్లపల్లిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి ఉచితంగా విద్యనందిస్తున్నారు. కుటుంబసభ్యుల మాదిరి పార్టీ కేడర్ ను కంటికి రెప్పలా కాపాడుకునేందుకు లోకేశ్ చేస్తున్న కృషిపై కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



## ఇకపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ మధ్యాహ్నం భోజన పథకం అమలు

రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 02: ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ మధ్యాహ్నం భోజన పథకం అమలు చేస్తున్నట్లు ఉన్నత విద్యాశాఖ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంపై రాజధాని అమరావతి నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈనెల నాలుగో తేదీ నుంచి మధ్యాహ్న భోజనం వండి పెడతామని శశిధర్ చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలోపేతం చేసే దిశగా ఈ నిర్ణయం తీసుకుందన్నారు. పాఠశాలల్లో మాదిరిగానే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడానికి సన్నాహాలు చేస్తుందన్నారు. పక్కాగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. జూనియర్ కళాశాలలకు సమీపంలోని పాఠశాలల్లోనే మెనూ ప్రకారం వండించే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాలలో హాజరవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో సమర్థంగా నిర్వహించాలని ఆయన సూచించారు. జూనియర్ కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్నం భోజనాన్ని ప్రభుత్వం అందించనుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ అత్యవసర సమావేశం నిర్వహించారు. జిల్లాలో 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నడుస్తున్నాయని చెప్పారు. వీటిల్లో 2,400 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఈనెల నాలుగో తేదీన శనివారం నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిపారు. కళాశాలలో ప్రారంభమయ్యే పథకం అమలుపై పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనం తయారు చేసి విద్యార్థులకు వండి పెట్టాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పి ఎర్రయ్య, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి ఎం నాగిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్ళ బ్యాంకు ఖాతాలో 17,90, 680 నగదు బ్లాక్



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 02: బాపట్ల జిల్లా రేపల్లెలో సబ్ స్టేషన్ చుండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల వేటపాలెం గ్రామానికి చెందిన గొంది శ్రీ లక్ష్మీ వరప్రసాదరావు ప్రొఫెసర్ గా విధులు నిర్వహించి రిటైర్ అయినారు. అతనిని సైబర్ నేరగాళ్లు సిబిఐ ఆఫీసర్ అని చెప్పి అతనిపై మనీ లాండరింగ్ కేసు నమోదు అయిందని బెదిరించి సదరు కేసు నుండి బయట పడాలి అంటే డబ్బులు ఖర్చు అవుతాయని బెదిరించి మోసపూరితముగా 74 లక్షలు వేయించుకుని మోసం చేశారని చుండూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. క్రైమ్ నెంబర్ 152/2024 యు/ఎస్ 318 కేసు నమోదు చేసిన వెంటనే బాపట్ల జిల్లా టెక్నికల్ బృందం బ్యాంకు వారితో కోఆర్డినేట్ చేసుకుని రూ 17,90,680 నగదును ఫ్రిజ్ చేయడం జరిగింది. సైబర్ నేరగాళ్ల మిగతా నగదు ఐదు బ్యాంకు ఎకౌంటు లోకి వాటి నుండి వేరువేరు అకౌంట్లకు నగదు బదిలీ చేశారు. కొందరు ముద్దాయిలను రాజస్థాన్, ముంబైలో ఉన్నట్లు గుర్తించినట్లు ఎస్పీ తెలియజేశారు. వరుసగా జరుగుతున్న డిజిటల్ అరెస్ట్ తరహా సైబర్ నేరాలను దృష్టిలో ఉంచుకొని చుండూరు కేసును సవాలగా తీసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి కేసు చేధనకు బాపట్ల ఐటీ కోరు ఎస్సై నాయబ్ రసూల్ ఆధ్వర్యంలోని టెక్నికల్ బృందం ఇచ్చిన సమాచారం మేరకు చుండూరు సిఐ నేతృత్వంలో ఒక బృందమును రాజస్థాన్ రాష్ట్రానికి ఆర్ ఐ శ్రీకాంత్ నేతృత్వంలో మరొక బృందం ముంబైకి పంపిం చడం జరిగిందని ఎస్పీ తెలియ జేశారు. రాజస్థాన్ వెళ్ళినప్పుడు ఏ 3 రమేష్ ను పట్టుకుని అతని వద్ద రెండు లక్షలు




అలాగే ఏ4 శ్రావణ్ కుమార్ ను పట్టుకుని అతని వద్ద ఐదు లక్షల రికవరీ చేసినారు ఆ క్రమంలో సదరు ముద్దాయిలు అకౌంట్లను చెక్ చేయగా వారు దేశంలోని ఆంధ్రప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర ఒడిస్సా వెస్ట్ బెంగాల్ గుజరాత్ తెలంగాణ రాజస్థాన్ మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లోని 12 పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలకు పాల్పడినట్లు తెలిసింది. పేరులో ఏ3 గా మొత్తంగా ఆరు కేసులలో 15 లక్షలు అలాగే ఏ4 మొత్తంగా 7 కేసులలో ముప్పై ఐదు లక్షల తమ అకౌంట్లకు డబ్బులు వేయించుకున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా గురువారం ఎస్పీ మాట్లాడుతూ ఈ కేసును సవాలుగా తీసుకుని ఎటువంటి అలస్యం చేయకుండా ఐటీ కార్పొరేషన్ బృందం జిల్లా పోలీసులు నేతృత్యన్న ప్రత్యేక బృందం ఏర్పడం జరిగిందని తెలిపారు. సైబర్ నిందితుల ఐదు ఖాతాలను విచారణలో భాగంగా ఎన్ సి ఆర్ బి హెూటల్లో పరిశీలించినప్పుడు వీరి పైన 18 రాష్ట్రాలలోని 39 జిల్లాలలోని 43 పోలీస్ స్టేషన్లలో సుమారు 10 కోట్ల రూపాయలను మోసం చేసినట్లు కేసులు ఉన్నాయని ఎస్పీ తెలిపారు. నిందితుల ఐదు ఖాతాలలో సుమారు 12 కోట్ల 30 లక్షల రూపాయల నగదు బదిలీ జరిగినట్లు గుర్తించటమైందని తెలిపారు. అంతేకాకుండా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్ అనేది లేదని భయభ్రాంతులకు గురై అపరిచితులను నమ్మి మోసపోవద్దని సైబర్ నేరస్తులు రకరకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని ఇటువంటి మోసాలను అరికట్టేందుకు నిత్యం పోలీస్ శాఖ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని తెలియజేశారు సైపర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే 1930 కు కాల్ చేయమని మీకు సహాయం చేసేందుకు బాపట్ల జిల్లా టెక్నికల్ బృందం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని ఎస్పీ తెలియజేశారు. కేసు చేధనలో విశేష కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులను సిబ్బందిని ఐటి కోర్ బృందాన్ని ఎస్పీ అభినందించారు.

# ద్వాక్రా సంఘాల ఆర్పి చేతివాటం.....

## ఆవేదన వ్యక్తపరుస్తున్న బాధిత మహిళలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 02: స్థానిక పట్టణంలోని బావపురి కాలనీ 24 వ వార్డు బావపురి మహిళా పొదుపు సంఘం లో ఆర్పి చేతి వాటం చూపించింది. సదరు బాధితులు జిల్లా ఎస్పీనీ ఆశ్రయించి న్యాయం చేయమని కోరిన న్యాయం జరగలేదని వాపోతున్న బాధితులు. 7 లక్షలు ఇపించి 3.5 లక్ష వస్సుల్లు చేసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. వాళ్ల చేత నెల నెల కట్టిచ్చి మిగితా మొత్తం మీరే కట్టలంటూ ఆదేశాలు. రెక్కాడితే డొక్కాడని పరిస్థితుల్లో పాచి పనులు చేసుకుంటూ జీవిస్తూ ద్వాక్రా లోన్లు కడితే కట్టలేదని బుకయింపు చేస్తున్నారు అని గ్రూప్ మహిళలు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. మాకు నాలుగు దిక్కులు కాకుండ ఐదో దిక్కు మాకు న్యాయం చేసే వారి కోసం ఎదురు చూస్తున్నాము అని వాపోతున్న బాధితులు. ఆర్పీ అంటే ద్వాక్రా సంఘాలకు సాయం చేసేందుకు నియమిస్తే నిరక్షరాసులుని చేసి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆఖరికి పొదుపు కూడా మొత్తం స్వాహా చేసిందని వాపోయారు. ఒక సభ్యురాలు అకౌంట్లో గత ప్రభుత్వంలో పడిన అమ్మబడి డబ్బులను ఫ్రీజ్ చేసినట్టు బ్యాంకు వారు చెప్పారని వాపోయారు. ఇంకో సభ్యురాలి జగనన్న కాలనీలో ఖాళీ స్థలాన్ని వేరే వారికి విక్రయించి తక్కువ మొత్తం చేతిలో పెట్టి కొంత మొత్తం మింగేసిందని అంటున్నారు. బంగారం తాకట్టు పెట్టి కొంత మొత్తాన్ని కట్టామని అవి కూడా కట్టలేదన్నట్టుగా చూపిస్తున్నారని, ఇప్పుడు ఆ బంగారం వేలానికి వచ్చిందని ఏమి చేయాలో తెలియని దిక్కు తోచని స్థితిలో ఉన్నామంటున్నారు గ్రూప్ సభ్యులు. సంబంధిత అధికారులు స్పందిచి తగిన న్యాయం చేయాలి అని గ్రూప్ సభ్యులు కోరుతున్నారు.

# పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే కటిన చర్యలు




రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 02: పింఛన్ల పంపిణీలో అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో వికలాంగుల పెన్షన్ల పంపిణీ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యద్దనపూడి మండలం పూనూరు గ్రామంలో వికలాంగుల పెన్షన్ ల పై జరిగిన సర్వేపై ఆరా తీశారు. జిల్లాలో ప్రతినెలా పింఛన్ల క్రింద 95 కోట్లు రూపాయలు ఖర్చవుతుందని అన్నారు. పూనూరు గ్రామంలో జరిగిన సర్వే మాదిరిగా జిల్లా మొత్తం సర్వే జరిపితే సుమారు 18 శాతం పింఛన్లు తగ్గుతాయన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పై ఆరా తీశారు. పింఛన్ల పంపిణీ పై ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా రాష్ట్ర మొత్తం మీద సమీక్ష నిర్వహించా రన్నారు. జిల్లాలో పింఛన్ల పంపిణీలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని 13 శాతం మంది తెలిపారన్నారు. 9 శాతం మంది ఇంటి వద్ద పెన్షన్లు ఇవ్వడం లేదని, 11 శాతం మంది పింఛన్ అందించిన అధికారి ప్రవర్తన బాగోలేదని తెలిపా రన్నారు. మండల ప్రత్యేక అధికారులు మరియు మండల స్థాయి అధికారులు వారి మండలాలలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా కోఆర్డినేటర్ మరియు ఆసుపత్రిల సేవా అధికారి శేష కుమార్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, పాల్గొన్నారు.

# డ్రై డే ఫ్రైడే కార్యక్రమం



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 02: బాపట్ల పట్టణ పరిధిలో కొబ్బరి బోండాలు నందు నీరు నిలిచి ఉండే అవకాశం ఉన్నందున యాజమానులు వాటిని గమనించి తొలగించుకోవాలన్నారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయం నందు సచివాలయ శానిటేషన్ సెక్రెటరీలతో, ఏఎన్ఎంలతో మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తర్వుల ప్రకారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా తొట్టెలు, డ్రమ్ములు, టైరులలో నీరు నిలిచి ఉండే అవకాశం ఉన్నందున నీటి నిల్వలను గుర్తించి వాటిని శుభ్రపరచుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకుల మీద దోమలు జోరబడని మూతలు బిగించాలన్నారు. పట్టణ పురపాలక ప్రజలు జాగ్రత్తలు తీసుకుని ప్రతి శుక్రవారం ను డ్రైడేగా పాటించి డెంగ్యూ నుండి రక్షణ పొందాలని కమిషనర్ తెలియజేశారు.

# అక్రమ పింఛన్ లపై ఉక్కుపాదం



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 02: దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి రూ.15వేలు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు, సెర్ప్ సీఈవో వీర పాండ్యన్ తెలిపారు. రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణ బాబు తెలిపారు. అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నామన్నారు. ఇందుకోసం వైద్య బృందాలను నియమిస్తామన్నారు. సధరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. పరిశీలన కొరకు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు, ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్య బృందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమించాల న్నారు. వారి ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలన్నారు. అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్ లో నమోదు చేయాలన్నారు. వైద్యుల ధ్రువీకరణతో ధ్రువీకరణ పత్రాలు సైతం రద్దు అవుతాయన్నారు. సోమవారం నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించాలని, విచారణకు సంబంధించిన మార్గదర్శకాలు పంపుతామన్నారు. నూరు శాతం నిక్కచ్చిగా పరిశీలన, విచారణ ప్రక్రియ జరుగుతుందన్నారు. బృందాలను పర్యవేక్షించుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దరఖాస్తులు చేసుకున్న మంచం పట్టిన వ్యాధిగ్రస్తుల దరఖాస్తుల విచారణకు అనుమతులివ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం జిల్లా అధికారులతో స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. విచారణపై పలు సూచనలు చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 1,582 మంది దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టిన కేటగిరిలో రూ.15వేలు చొప్పున ప్రతి నెల పింఛన్ పొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు విచారణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వైద్య బృందాల పరిశీలన కొరకు సూక్ష్మ ప్రణాళిక, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ జిల్లా కోఆర్డినేటర్ శేషుబాబు, గుంటూరు జెడ్ పి డిప్యూటీ సీఈఓ కృష్ణ, డి ఆర్ డి ఏ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శన..




రాయల్ జర్నలిజం (చీరాల) జనవరి 02: దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025లో భాగంగా మండల స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన చీరాలలోని కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం చీరాల ఎంఈఓ2 పి సుధారాణి ప్రారంభించారు. మండలంలోని ఎనిమిది పాఠశాలల విద్యార్థులు పాల్గొని వారి ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతగా గీతా యంగ్ సైంటిస్ట్ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ వ్యవహరించారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు టి కృష్ణ మోహన్ రావు జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ పవని భాను చంద్రమూర్తి ,యన్నం యలమందేశ్వరరావు గైడ్ టీచర్లు పాల్గొన్నారు. విజేతలకు ప్రశంస పత్రాలు అందజేశారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థినీ విద్యార్థులు బాపట్ల మున్సిపల్ హైస్కూల్ శుక్రవారం జరిగే జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొనాలని ఎంఈఓ సుధారాణి సూచించారు. మండల స్థాయి విజేతలుగా జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికలు ఈపురుపాలెంకు చెందిన జి అక్షయ, కె తేజశ్రీ,సిహెచ్ కల్పన నిలిచారు..

# రెవెన్యూ సదస్సుకు 24 అర్జీలు




రాయల్ జర్నలిజం (కాకుమాను) రెవెన్యూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా గురువారం జరిగిన రెవెన్యూ సదస్సుకు పలు సమస్యలపై రైతులు 24 అర్జీలు దాఖలు అయినట్లు తహసిల్దార్ బి వెంకటస్వామి తెలిపారు. మండల పరిధిలోని రేటూరు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు మండల తహసిల్దార్ బి వెంకట స్వామి ఆధ్వర్యంలో జరుగుగా పలు భూ సమస్యలపై రైతులు 24 అర్జీలను అందజేయగా వీటిని వెంటనే ఆన్లైన్ చేసి ఆయా రైతులకు ఆధారిత పత్రాలను అందజేశామని, ఈ అర్జీలను సత్వరమే పరిష్కారం చేసే విధంగా అధికారులందరూ కృషి చేసే విధంగా సహకరిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఇప్పటికీ 10 గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సులకు ఆయా గ్రామాల్లో రైతాంగం 211 అర్జీలు అందాయని వీటిని సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, దేవాదాయ శాఖ సంబంధిత అధికారులు, సబ్ రిజిస్టర్ కార్యాలయ సంబంధిత అధికారి, గ్రామ వీఆర్వో, గ్రామ సర్వేయర్, రైతులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నేపథ్యంగా అభివృద్ధి



రాజమహేంద్రవరం ,రాయల్ జర్నలిజం) జనవరి 2 : రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని నగర అభివృద్దే లక్ష్యంగా నగరపాలక సంస్థ పనిచేస్తుందని కమిషనర్ కేతన్ గార్గ్ చెప్పారు. గురువారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పాత్రికేయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ కేతన్ గార్గ్ మీడియా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రానున్న పుష్కరాలకు సంబంధించి రెండు పర్యాయాలు ఉన్నతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేశామని ఆయన గుర్తుచేశారు. 2027లో జరిగే పుష్కరాలకు ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టడం జరుగుతుందన్నారు..ఘాట్ ల విస్తరణ, కొత్త ఘాట్ ల ఏర్పాటు, ఘాట్ లకు వచ్చే ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ, డ్రైనేజి, వంటి అంశాలపై దృష్టి పెడుతున్నట్లు ఆయన చెప్పారు. రోడ్ల విస్తరణకు సంబంధించి స్థానికుల అంగీకారం తప్పనిసరిగా పరిణగణనలోకి తీసుకుంటున్నట్లు ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కార్పొరేషన్ కి ఆదాయం పెంచుకోడానికి , తగిన మార్గాలను అన్వేషిస్తున్నట్లు కమిషనర్ కేతన్ గార్గ్ చెప్పారు. ఇప్పటికే పెట్రోలు బంకు క్వారీ ఏరియాలో ప్రారంభించామని ఆయన గుర్తుచేశారు. అలాగే గ్రీన్ బాండ్స్ జారీచేయాలని కూడా నిర్ణయించామని, ప్రభుత్వం నుంచి అనుమతి కూడా లభిస్తుందని, త్వరలోనే గ్రీన్ బాండ్స్ జారీ చేస్తామని ఆయన తెలిపారు. ఆస్తి పన్ను బకాయిలు, ఖాళీస్థలపై పన్ను వసూలుపై దృష్టి పెట్టడం వలన రు. 58కోట్ల రూపాయల రెవెన్యూ వచ్చిందని ఆయన తెలిపారు. 45కోట్ల రూపాయలతో సోలార్ ప్రాజెక్ట్ ఏర్పాటుచేయడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. మార్కెట్స్, కమ్యూనిటీహాల్స్, మున్సిపల్ షాప్స్ వంటి వాటి ద్వారా ఆదాయం పెంచుకోడానికి చూస్తున్నామన్నారు. కన్సర్వేన్సీ లైన్స్ ద్వారా ఆదాయం రాబట్టే చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రు.65నుంచి రు.75 కోట్ల రూపాయలతో ఇంజనీరింగ్ విభాగం తరపున మౌలిక వసతుల కల్పనకు పనులు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. పార్కులు, రోడ్లు, డ్రైన్స్ స్ట్రీట్ లైట్స్ వంటివి అభివృద్ధి పరచనున్నట్లు కమిషనర్ చెప్పారు. స్వచ్ఛత సర్వేక్షన్ లో కార్పొరేషన్ చేస్తున్న కృషికి సింగిల్ డిజిట్ గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకట రమణ, ఎస్ ఈ పాండురంగారావు, సిపి కోటయ్య, హెల్తాఫీసర్ డా. వినూత్న, మేనేజర్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

మండపేటరాయల్ జర్నలిజం శుక్రవారం ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం అయిదు గంటల వరకు మండపేట లో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుంది. బై పాస్ రోడ్డు లో ఉన్న విద్యుత్ లైన్ ల మరమత్తుల కోసం ఏడిద బై పాస్ రోడ్డులో ఉన్న రైస్ మిల్స్ , ఆయిల్ మిల్స్ , ఏడిద రోడ్డు,లో ఉన్న రైస్ మిల్స్, ఆయిల్ మిల్స్ ఆలమూరు బై పాస్ రోడ్డు,లో ఉన్న రైస్ మిల్స్ ఆయిల్ మిల్స్, రాజీవ్ గృహ కల్ప సంగం కాలని, విజయలక్ష్మి నగర్, మెహర్ ఆశ్రమం వివిధ ప్రాంతాలలో సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే రత్నాలరావు తెలిపారు.

## వైభవంగా స్వామివారి రథోత్సవం




అనపర్తి రాయల్ జర్నలిజం అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగాస్వామివారి రథోత్సవం వైభవంగా సాగింది. మంగళ వాయిద్యాలు , కేరళ సాంప్రదాయ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల్లో స్వామి వారి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. ఉత్సవంలో భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు వెంటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. డిసెంబర్ 24 న ప్రారంభమయిన ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి . ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. 10 రోజులు ప్రత్యేక పూజలతో పాటు పలు వాహనాలపై స్వామి వారికీ గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## స్వామి వివేకానంద పురస్కారాలకు ఎంపిక




అనపర్తి(రాయల్ జర్నలిజంస్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాల్లో సమాజానికి విశిష్ట సేవలు అందిస్తున్నఆదర్శప్రాయులను స్వామి వివేకానంద పురస్కారాలకు ఎంపిక చేసినట్లు రామకృష్ణ మిషన్ సభ్యుడు ఎం. దుర్గాప్రసాద్ఓ ప్రకటనలో తెలిపారు. అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏటా అందించే స్వామి వివేకానందజీవన సాఫల్య పురస్కారం–2025 కు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ పూర్వ ఉపసభాపతి, అవనిగడ్డ శాసనసభ్యులుమండలి బుద్ధప్రసాద్, చిలుకూరు శ్రీ బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సి.యస్. రంగరాజన్, ఆంధ్రప్రదేశ్నీటి పారుదల శాఖ సల





హాదారు, బ్యారేజీల నిపుణులు నాగినేని కన్నయ్య నాయుడు స్వామి వివేకానంద ఎక్సెన్స్అవార్డ్ – 2025 కు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, గౌడీయ సంప్రదాయకులు రాధా మనోహర్ దాస్ ప్రభూజీలనుఎంపిక చేశామని వివరి ంచారు. ఈ నెల 23న అనవర్తి (దుప్పలపూడి) ఆర్.వి.ఆర్. కన్వెన్షన్లో శ్రీ రామకృష్ణసేవా సమితి ఆధ్వర్యంలో జరిగే స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డిల చేతులమీదుగా పురస్కార గ్రహీతలకు రూ. 25 వేలు నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలతో సత్కరిస్తామని, ఈ కార్యక్రమంలోజైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు, సీబీఐ పూర్వ ఉన్నతాధికారి, స్వామి వివేకానంద ఎక్సెన్స్ అవార్డు గ్రహీతవి.వి. లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని దుర్గాప్రసాద్ తెలిపారు.



# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నల్లమిల్లి



అనపర్తి(రాయల్ జర్నలిజం పాత జ్ఞాపకాలు మదిన నింపుకుని కొంగొత్త ఆశలతో కోటి ఆలోచనలతో 2025 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నుంచి అనపర్తి వరకు ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని కోరుతున్నట్లు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కొత్త సంవత్సరంలోకి అడుగుతున్నసందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడారు. 2024 మధ్యమంలో రాక్షస పాలనకు ప్రజలు చరమగీతం పాడారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నదన్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు ఎన్నికలలో హామీలుగా ఇచ్చిన పలు పథకాలను ఇప్పటికే అమలు చేశారని రానున్న రోజులలో సూపర్ సిక్స్ పథకాలలో మిగిలిన పథకాలు కూడా అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కసరత్తులు చేస్తుందన్నారు. రానున్న కాలంలో ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆదాయ వనరులతో అభివృద్ధి పదం వైపు బడి బడిగా అడుగులు వేసేందుకు భగవంతుడు వారికి శక్తి యుక్తులను అందించాలని కోరుకుంటున్నానన్నారు. ఉదయం నుంచి జాతర మాదిరిగా సాగింది. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేయడానికి ఆయన అభిమానులు, కార్యకర్తలు, బారులు తీరారు. ఆయన స్వగ్రామైన రామవరం లో ఆయనని కలవడానికి వచ్చిన వారితో గంటల పాటు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. వేలాది సంఖ్యలో వచ్చిన అభిమానులను ఒక్కరొక్కరిని పేరు పెట్టి పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు కార్యక్రమాన్ని నడిపారు. ఒకపక్క ఎమ్మెల్యే హెూదాలో రామకృష్ణారెడ్డిని, ఆయన తనయుడు నియోజకవర్గ దేశం పార్టీ ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న మనోజ్ రెడ్డి ని కూడా భోకెలతో, శాలువాలు, పూలమాలలు, స్వీట్ ప్యాకెట్లతో శుభాకాంక్షలు తెలిపారు.







# స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



సీతానగరం రాయల్ జర్నలిజం కోరిన కోరికలు నెరవేర్చే శ్రీ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగా అధ్యక్షులు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు.గురువారం కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి క్షేత్రంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్వామి వారికి తలనీలాలు సమర్పించి మెట్ల మార్గం ద్వారా కొండపై ఉన్న స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రతియరాది మాదిరిగానే ఈ ఏడాది కూడా స్వామివారికి తలనీలాలు సమర్పించుకుని దర్శించుకోవడం జరిగిందన్నారు.స్వామివారి మీద నమ్మకంతో అలాగే స్వామి వారి విశిష్టతను మరింత ఎక్కువమందికి తెలియజేయా లనే ఉద్దేశంతో ప్రతి ఏడాది ఈ కార్యక్రమమును చేపడుతున్నామన్నారు..స్వామి వారి చల్లని ఆశీస్సులు,దీవెనలు అందరి మీద ఉండాలని ఈ ప్రాంత ప్రజలందరికి ఆయురారోగ్యాలు కలగజేయాలని,ఈ కొత్త సంవత్సరంలో రైతులకు మంచి దిగుబడులు రావాలని మనస్పూర్తిగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని కోరుకోవడం జరిగిందన్నారు .రాజానగరం నియోజక వర్గంలో కూటమి ప్రభుత్వ పాలనలో ఎక్కడచూసిన అభివృద్ధి నిల్,అవినీతి ఫుల్ అని మనకు స్పష్టంగా కనబడుతుందన్నారు.గతంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం నేడు అధికారంలో కూటమి ప్రభుత్వం ఈ నియోజకవర్గంలో అవినీతి విషయంలో పోటీ పడుతుందేమోనన్న సందేహం కలుగుతుం దన్నారు.సీతానగరం మండలంలో జరుగుతున్న ఇసుక దోపిడి గురించి వారికి అనుకూలంగా పచ్చ మీడియా ఛానల్స్ కూడా దుమ్మెత్తి పోస్తున్న,ఇసుక రాంపుకు సంబంధించి టిడిపి పార్టీ సింగవరం సర్పంచ్ వీడియో బహిర్గతం అయినా ప్రజా ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు.ఎన్నో ఏళ్లుగా అన్ని లైసెన్సులు కలిగి ఉండి పద్ధతి ప్రకారం వ్యాపారం చేసుకుంటున్నా క్వారీ యజమానులను బెదిరించి,లారీలను ఆపి డబ్బులు డిమాండ్ చేసిన సంగతి ప్రతి ఒక్కరికి తెలిశాన్నారు.ప్రశాంతమైన రాజానగరం నియోజకవర్గాన్ని అరాచక పాలనతో కలుషితం చేస్తున్నారని భూపాలపట్నం గ్రామంలో డ్రగ్స్ కలకలం,అదే విధంగా బూరుగుపూడి గ్రామంలో రేవు పార్టీల ను జిల్లాలో ఎక్కడా చూడలేదని,అనకాపల్లి గ్రామంలో భారీగా దొరికిన గంజాయి కేసుకు సంబంధించిన మూలాలు మన ప్రాంతానికి సంబంధించిన ఎమ్మెల్యే అనుచరులు ఉండడంతో నియోజకవర్గ ప్రతిష్టను దిగజారుస్తున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక,మట్టి,బ్రాందీ షాపులు,అలాగే వి ఆర్ ఓ దగ్గర నుంచి ఎమ్మార్వో వరకు అన్ని రకాల ఉద్యోగస్తుల బదిలీలు, పోస్టింగులకు పూర్తిగా దోపిడీయే ఎజెండాగా పాలనా సాగుతోందని ఆయన విమర్శించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# త్వరలో ఆకివీడు సర్కిల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- ఉప సభాపతి, ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణంరాజు
- ఆకివీడులో పోలీస్ సర్కిల్ నూతన భవనం ప్రారంభం



ఆకివీడురాయల్ జర్నలిజం పోలీసు వ్యవస్థ సక్రమంగా ఉంటే ప్రజలకు ధైర్యం ఉంటుందని ఉండి ఎమ్మెల్యే, ఉప సభాపతి, కనుమూరి రఘురామ కృష్ణం రాజుఅన్నారు. గురువారం ఉదయం ఆకివీడు మెయిన్ రోడ్ లో నూతనంగా నిర్మించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ భవనాన్ని, కలెక్టర్ చదలవాడ నగరాన్ని, ఐ జి అశోక్ కుమార్, ఎస్పీ నయన్ అ ష్మి,లతో కలిసి రఘురామకృష్ణం రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉండి నియోజకవర్గం ఉండి, ఆకివీడు, కాళ్ళ, పాలకోడేరు మండలాల పోలీస్ స్టేషన్ లకు ఇంఫ్రాస్ట్రక్చర్ పండు నుండి సేకరించిన నాలుగు నూతన వాహనాలను ఆయా స్టేషన్ల ఎస్ఐలకు త్రిబుల్ ఆర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఆకివీడు పోలీసు సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలో అన్ని గ్రామాలలో క్రైమ్ రేట్ తగ్గించేందుకు సుమారు 800 సీసీ కెమెరాలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిధుల కొరత ఉన్నప్పటికీ ఉండే నియోజకవర్గంలో అనుకున్నా అభివృద్ధి కార్యక్రమాలన్నీ నెరవేరుస్తామని అన్నారు. అనంతరం ఇటీవల సంచలనం సృష్టించిన పార్సెల్ శవం కేసులో ముఖ్య భూమిక పోషించిన పోలీస్ సిబ్బందిని అభినందిస్తూ జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు కార్యకర్తలు, పోలీస్ అధికారు లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రజకుల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా

## సి. సావిత్రి, ఛైర్ పర్సన్, ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్

**విజయవాడ** రాయల్ జర్నలిజం: రజకులను అభివృద్ధి బాటలో పయనించేలా వారికి అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్ పర్సన్ సి. సావిత్రి తెలిపారు. గొల్లపూడి బీసీ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఛైర్ పర్సన్ సి. సావిత్రి మాట్లాడుతూ.. రజకులకు ఈ రోజు సుధినమని దానికి కారణం ఎంపికైన 15 మంది డైరెక్టర్ల చేత ఛైర్ పర్సన్ గా నేను ప్రమాణ స్వీకారం చేయించడమేనన్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్క కార్పొరేషన్ చైర్మన్ కూడా ఇలా ఎంపికైన డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించలేదన్నారు. మా అందిరిపై ఎంతో గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రజకులకు అందించి వారికి సమాజంలో ఒక గుర్తింపును తీసుకొస్తానన్నారు. అంతేకాకుండా రజకుల సంక్షేమానికి, ఉపాధికి సంబంధించి ఉన్న జీవోలను ప్రభుత్వం అమలు చేసి వారిని వృత్తి పరంగా మరింత ప్రోత్సహించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని సంక్షేమ హాస్టల్స్ లో బట్టలు ఉతికే పనిని రజకులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, దీని కోసం ఉన్న జీవోలను పట్టిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం అందించే అన్ని అభివృద్ధి ఫలాలు రజకులకు చేరితే ఆ జాతి అభివృద్ధి బాట లో



పయనిస్తుందన్నారు. రజకుల స్థలాల్లో లాండ్రీ షాపులు పెట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. రజకుల కులస్తులకు కూటమి సర్కార్ ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రజక కుల వృత్తులకు చెందిన పనిముట్లు వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిట్ట చివరి రజక బిడ్డ వరకు ప్రభుత్వ సహాయం అందేలా చూస్తానన్నారు. శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అధివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. బీసీ లతో మమేకమైన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, అనేక సంక్షేమ పథకాల ద్వారా బీసీ లను ఉన్నత స్థాయికి ముఖ్యమంత్రి చేర్చారన్నారు. 2014-19 మధ్య రజకులకు రజక భవనాలతోపాటు అనేక సంక్షేమ ఫలాలను ముఖ్యమంత్రి అందించారన్నారు. బీసీలకు రూ. 39,000 కోట్లు బడ్జెట్ లో కేటాయించారన్నారు. 2019 లో వచ్చిన ప్రభుత్వం బీసీ ల అభివృద్ధిని తుంగలో తొక్కిందన్నారు. శాసనసభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి నా శుభాకాంక్షలన్నారు. కార్పొరేషన్ లకు నిధులు కేటాయించకుండా గత ప్రభుత్వం కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిందన్నారు. నా వంతుగా రజకుల హక్కుల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రజకుల అభివృద్ధి కి ప్రతి ఒక్క డైరెక్టర్ ఖచ్చితంగా పనిచేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పదవికి వన్నె తీసుకురావాలన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఛైర్ పర్సన్ డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి రజక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విస్తృత ప్రజా ప్రయోజన పనులపై ప్రత్యేక దృష్టిపెట్టండి

## రైల్వేతో ముడిపడిన అంశాల్లో పురోగతిపై నిరంతర సమీక్ష

## ఉమ్మడి తనిఖీల ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయండి

## డీపీఆర్‌లు, ప్రతిపాదనల రూపకల్పన ప్రక్రియ కీలకం: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,** రాయల్ జర్నలిజం:ల్లాలో విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన ప్రాజెక్టులపై ప్రత్యేక చొరవ చూపాలని, ఇందుకు సమన్వయ శాఖల అధికారులు దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న పనులు, భవిష్యత్తు ప్రాజెక్టులు, వాటిని చేపట్టే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తీసుకోవాల్సిన చర్యలపై విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, దక్షిణ మధ్య రైల్వే, ఎన్‌హెచ్ఏఐ, జల వనరుల అభివృద్ధి, డ్రెయిన్లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా మంజూరైన పనులు, వాటిలో పురోగతి, భవిష్యత్తులో చేపట్టే పనులు తదితరాలపై సమీక్షించారు. వివిధ పనులకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) త్వరితగతిన రూపొందించాలని, ఇందుకు అవసరమైన ఉమ్మడి తనిఖీల ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. రైల్వేతో సంబంధమున్న పనుల పూర్తికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అమృత్ భారత్ పథకం కింద నిధులు మంజూరు, సత్తెనపల్లి-కొంపల్లి రైల్వే లైను తదితరాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుణదల రైల్వే ఓవర్ బ్రిడ్జ్, సింగ్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్, వాంబే కాలనీ వద్ద డబుల్ లైన్ రైల్వే అండర్ బ్రిడ్జ్, మధురానగర్ పప్పుల మిల్లు వద్ద డబుల్ లైన్ రైల్వే ఓవర్ బ్రిడ్జ తదితరాలపై సమావేశంలో చర్చించారు. తిరువూరు పట్టణం లోని అంతర్గత రహదారుల మరమ్మతుల పనులపైనా చర్చించి, సాంకేతిక అంశాల పరిష్కారానికి తగిన చొరవ చూపాలన్నారు. జగ్గయ్యపేట, నందిగామ పట్టణాలకు తాగునీటి సరఫరాతో వివిధ తాగునీటి పథకాలకు సంబంధించిన మరమ్మతులపైనా



దృష్టిపెట్టాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. అవసరమైన ప్రతిపాదనలు, డీపీఆర్‌లు రూపొందించాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులకు సూచించారు. అదేవిధంగా వెలగలేరు వద్ద హెడ్ రెగ్యులేటరీ గేట్స్ రీప్లేస్‌మెంట్, జి.కొండూరు తారకరామ ఎత్తిపోతల పథకానికి మోటార్లు సమకూర్చే అంశంపైనా ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు.సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కె.చైతన్య, సీపీవో వై.శ్రీలత, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్‌తో పాటు రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, గ్రామీణ నీటిసరఫరా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మూడో రోజు దేహ దారుఢ్య పరీక్షల్లో..

# 214 మంది అభ్యర్థులు అర్హత



## జనవరి 3,4 తేదీల్లో మహిళ అభ్యర్థులకు దేహ దారుఢ్య పరీక్షలు

## మహిళా పోలీసు అధికారులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు

## జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం,** రాయల్ జర్నలిజం ఎచ్చెర్ల ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు మైదానంలో గురువారం 3వ రోజు పోలీస్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగా పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలో 214 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులైనారని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి తెలిపారు. ఎచ్చెర్ల ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు మైదానంలో జరుగుతున్న పోలీస్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగా పోలీసు కానిస్టేబుల్ దేహ దారుఢ్య పరీక్షలు ఛాతీ, ఎత్తు,1600,100 పరుగు, లాంగ్ జంప్ లో అభ్యర్థులు ఎంపిక జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో పారదర్శకంగా, పకడ్బందీగా జరిగాయి. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ సర్టిఫికెట్లు పరిశీలన, ఛాతీ, ఎత్తు,1600,100 పరుగు, లాంగ్ జంపు తదితర ఈవెంట్ లలో అభ్యర్థులు ప్రతిభ ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరిగింది. గురురువారం 613 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 339 మంది అభ్యర్థులు హజరయ్యారు. వీరిలో 214 మంది అభ్యర్థులు దేహ దారుఢ్య పరీక్షలో ఉత్తీర్ణులైనారుని జిల్లా ఎస్పీ తెలిపారు.

**3,4 తేదీల్లో మహిళ అభ్యర్థులకు దేహ దారుఢ్య పరీక్షలు:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు ఆదేశాలు, నియమ నిబంధనలు మేరకు, బోర్డు వారు నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మహిళ అభ్యర్థులకు ఫిజికల్ మేజర్మెంట్ పరీక్ష,ఫిజికల్ ఎఫిషియన్సి పరీక్షలను ఎచ్చెర్ల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జనవరి 3,4 తేదీల్లో జరుగనున్నట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. మహిళా అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు కోసం ప్రత్యేకంగా మహిళ పోలీస్ అధికారులు, సిబ్బందితో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాల్ లెటర్ లో తెలిపిన స్కోరు కార్డ్,స్టేజ్- 1 అప్లికేషన్, స్టేజ్-%××% అప్లికేషన్ తొపాటుగా అన్ని ధృవీకరణ పత్రాలను, జీరాక్స్ కాపిలుతో హాజరుకావలన్నారు. దేహ దారుఢ్య పరీక్షలకు హాజరగు అభ్యర్థులు వాటి యొక్క వివరములు వెరిఫికేషన్ సమయములో అధికారులకు తెలియ పరచాలన్నారు. నోటిఫికేషన్ షెడ్యూల్ మేరకు సోమవారం నుండి పురుష అభ్యర్థులు యధావిధిగా నిర్దేశించిన తేదీలలో హాజరుకావాలని జిల్లా ఎస్పీ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలకు హాజరు కానున్న మహిళ అభ్యర్థుల కొరకు ప్రత్యేకంగా కేటాయిస్తున్న మహిళా పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎచ్చెర్ల పోలీస్ మైదానంలో నిర్వర్తించవలసిన విధివిధానాలపై పలు ముఖ్యమైన సూచనలు, దిశ నిర్దేశాలు చేశారు.

## "టిడ్కో" గృహాలకు..

# మౌలిక వసతులను మెరుగుపరచండి

## కమిషనర్ సూర్యతేజ ఐ.ఏ.ఎస్.,



**నెల్లూరు,** రాయల్ జర్నలిజంనెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని "టిడ్కో" గృహ సముదాయాల ప్రాంగణాలలో మౌళిక వసతులను మెరుగుపరిచి, లబ్ధిదారులకు గృహాలను అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ తేజ అధికారులను ఆదేశించారు. స్థానిక అల్లిపురం లోని గృహ సముదాయాల ప్రాంగణాన్ని కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గృహాలలో నివాసం ఉంటున్న ప్రజలకు మంచినీటి సమస్య



ప్రాధాన్యతను గుర్తించి అవసరం మేరకు నీటి సరఫరా పెంచాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. గృహ సముదాయాల ప్రాంగణంలో హై మాక్స్ విద్యుత్ దీపాలతో పరిసరాలన్నీ రాత్రిపూట స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని, ప్రాంగణం మొత్తం రికార్డు అయ్యేలా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలనీ అధికారులను కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా సెక్యూరిటీ సిబ్బంది గస్తీని ముమ్మరం చేసి ప్రాంగణంలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. నిర్మాణాలు పూర్తయిన గృహాలలో లబ్ధిదారులందరూ చేరేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. గృహ సముదాయాల్లో నూతనంగా చేరిన పెన్షన్ అందుకుంటున్న లబ్దిదారులను స్థానిక సచివాలయానికి అనుసంధానం చేయాలని సూచించారు. ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ పనులను క్రమం తప్పకుండా చేపట్టేలా పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, హౌసింగ్ కార్పొరేషన్ ఈ ఈ. డి.ఈ.ఈ.ఏ.ఈ. లు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఈ.ఈ శ్రీనివాసులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్, వార్డ్ ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా..

# శానిటేషన్ తీరును పరిశీలించిన కమిషనర్ సూర్యతేజ ఐ.ఏ.ఎస్.,



**నెల్లూరు,** రాయల్ జర్నలిజం11 వ డివిజన్ రాంజీ నగర్ ట్రాన్స్ఫారం పాయింట్ వద్ద వున్న చెత్తను తొలగించనందున సంబంధిత శానిటేషన్ కార్యదర్శికి షోకాజు నోటీసు ఇవ్వమని ఆదేశించారు. ఎవరికైతే మూడు షోకాజు నోటీసుల జారీచేసిన పిదప సంబంధిత ఉద్యోగిని సస్పెండ్ చేస్తానని తెలియజేశారు. ప్రతిరోజు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షిస్తాను. ప్రతి పాయింట్లు వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయమని ఇప్పటికే అదేశించామని తెలియచేసారు. అందరు శానిటరీ కార్యదర్సులు మీ యొక్క సచివాలయ పరిధిలోని శానిటేషన్ పర్యవేక్షణ క్రమం తప్పకుండా జరిగేలా చర్యలు తీసుకోమని హెచ్చరించారు.కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది ద్వారా పర్యవేక్షించిన పిదప తక్షణ చర్యలకు సంబంధిత అధికారులకు తెలియచేసి సమస్యలను పూర్తి చేయండి. ట్రాక్టర్,ఇతర వాహనముల ద్వారా వాహనాలు ద్వారా చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# చంద్రబాబు హామీ ఇచ్చిన 24 గంటల్లోనే.. అధికారులే ఇంటికి వెళ్లి మరీ



అమరావతి : పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం యల్లమంద పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఓ లబ్ధిదారుడికి సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని అధికారులు బుధవారం నెరవేర్చారు. లబ్ధిదారునికి నూతన గాలి మిషన్ అందజేయాలని కలెక్టర్?ను సీఎం చంద్రబాబు ఆదేశించగా.. లబ్ధిదారుడు ఉల్లంగుల ఏడుకొండలుకు నూతన గాలి మిషన్?ను కలెక్టర్ పి. అరుణ్ బాబు అందజేశారు. ఏడుకొండలు సీఎం చంద్రబాబు చేసిన సాయంపై ఆనందం వ్యక్తం చేశారు.. 24 గంటల్లోనే హామీని నెరవేర్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాలో పర్యటించిన సంగతి తెలిసిందే. నరసరావుపేట మండలం యల్లమందలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా.. చంద్రబాబు స్వయంగా పలువరు ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి ఉల్లంగుల ఏడుకొండలు ఇంటికి వెళ్లారు. ఆ కుటుంబ ఆర్థిక స్థితిగతుల్ని అడిగి తెలుసుకున్నారు.. తనకు పింఛన్ డబ్బులు వస్తాయని.. అలాగే తాను పంక్చర్ షాపును నడుపుతున్నట్లు ఏడుకొండలు చెప్పారు. ఇలా షాపులో ఎయిర్ కంప్రెసర్ నడుపుతూ వచ్చిన డబ్బులతో పాటు ప్రతి నెలా తనకు వచ్చే పింఛనుతో కుటుంబాన్ని పోషిస్తున్నట్లు సీఎంకు చెప్పారు ఏడుకొండలు.తాను నడిపే పంక్చర్ షాపులో ఎయిర్ కంప్రెసర్ పాతదైందని.. తనకు కొత్తది అందిస్తే బావుంటుంని కోరారు ఏడుకొండలు. తన ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో పనులకు వెళ్లలేకపోతున్నానని.. ఎలక్ట్రికల్ షాపు ఏర్పాటుకు సాయం చేయాలని ఏడుకొండలు కుమారుడు సురేష్ కోరారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే బీసీ కార్పొరేషన్ కింద రూ.5 లక్షల చెక్కును ఆ రోజే అందజేసిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కలెక్టర్ అరుణ్‌బాబు, ఆర్డీవో మధులత, తహసీల్దార్ వేణుగోపాలరావులు యల్లమంద గ్రామానికి వెళ్లారు. నూతన సంవత్సరం రోజే ఏడుకొండలు ఇంటికి వెళ్లి ఎయిర్ కంప్రెసర్ అందజేశారు. ఇచ్చిన హామీ ప్రకారం కేవలం 24 గంటల్లోనే కొత్త ఎయిర్ కంప్రెసర్ అందించినందుకు చంద్రబాబుకు ఏడుకొండలు ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు పర్యటనకు వెళ్లిన జిల్లాల్లో ఏదైనా హామీ ఇస్తే వెంటనే నెరవేరుస్తున్నారు. ఇలా హామీ ఇచ్చిన పలువురికి చంద్రబాబు సాయం అందిస్తున్న సంగతి తెలిసింది. చంద్రబాబు డిసెంబర్ 20న కృష్ణా జిల్లాలో పర్యటించగా.. ఓ దివ్యాంగ యువకుడు తనకు సాయం చేయాలని కోరగా.. వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆ యువకుడికి రేషన్కార్డు, ఎలక్ట్రికల్ ఆటో ఇవ్వాలని ఆదేశించారు.. 72 గంటల వ్యవధిలోనే ఆ యువకుడికి ఆటోను అందజేశారు.. అలాగే తనకు రేషన్ కార్డు కూడా ఇచ్చారని చెబుతున్నారు. చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే తెలంగాణ టాప్.. అంత తేడా ఉందా, కాస్త ఇబ్బందే!

అమరావతి :తెలుగు రాష్ట్రాల జీఎస్టీ లెక్కలు వచ్చేశాయి. డిసెంబర్ నెలకు సంబంధించిన వసూళ్ల విషయానికొస్తే.. గతనెల (డిసెంబర్) తెలంగాణలో జీఎస్టీ వసూళ్లు వార్షిక ప్రాతిపదికన 10 శాతం వృద్ధి చెంది రూ.5,224 కోట్లకు పెరగగా.. ఆంధ్రప్రదేశ్‌లో వసూళ్లు 6 శాతం తగ్గి రూ.3,315 కోట్లకు పరిమితం అయ్యాయి. తెలంగాణతో పోలిస్తే ఏపీకి జీఎస్టీ వసూళ్లు తగ్గాయి. నవంబర్ నెలలో కూడా జీఎస్టీ వసూళ్లు తగ్గిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ డిసెంబర్ నెల జీఎస్టీ వసూళ్ల లెక్కలు వచ్చాయి. కేంద్ర ఆర్థికశాఖ విడుదల చేసిన లెక్కల ప్రకారం.. 2023 డిసెంబర్‌తో 2024 డిసెంబర్ పోలిస్తే.. 6శాతం వసూళు తగ్గాయి. తెలంగాణలో మాత్రం గతేడాదితో పోలిస్తే 10శాతం పెరిగాయి. ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వసూళ్లు రూ.3,545 కోట్ల నుంచి రూ.3,315 కోట్లకు తగ్గాయి. అదే తెలంగాణ జీఎస్టీ వసూళ్లు అయితే 2023 డిసెంబరుతో పోలిస్తే 2024 డిసెంబరులో రూ.4,753 కోట్ల నుంచి రూ.5,224 కోట్లకు పెరగడం విశేషం.ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబరు వరకు ఎస్‌జీఎస్‌టీ, సీజీఎస్‌టీ, ఐజీఎస్‌టీ, సెస్‌ల రూపంలో ఆంధ్రప్రదేశ్‌లో రూ.33,371 కోట్లు, తెలంగాణ నుంచి రూ.46,289 కోట్లు వసూలు అయ్యింది. 2023తో పోల్చితే ఈ వసూళ్లు ఆంధ్రప్రదేశ్‌లో 1.3%, తెలంగాణలో 5.5% పెరిగినట్లు లెక్క. 2024 డిసెంబరులో ఎస్‌జీఎస్‌టీ సెటిల్‌మెంట్ తర్వాత ఏపీకి రూ.24,505 కోట్లు రాగా.. 2023 డిసెంబరులో వచ్చిన రూ.23,481 కోట్లతో పోల్చుకుంటే 4శాతం ఎక్కువ ఉంది. తెలంగాణ ఆదాయం రూ.29,889 కోట్ల నుంచి రూ.32,653 కోట్లు చేరింది.. ఇది 9శాతం పెరుగుదల. డిసెంబర్ నెల విషయానికి వస్తే.. దేశంలో అన్ని రాష్ట్రాల సగటు వసూళ్లు 8శాతం వృద్ధి నమోదు చేయగా.. ఆంధ్రప్రదేశ్ వృద్ధిరేటు ఒక్కటే మైనస్‌లో ఉంది.డిసెంబరు నెలలో జీఎస్టీ స్థూల వసూళ్లు రూ.1.77 లక్షల కోట్లుగా నమోదైనట్లు కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. 2023 డిసెంబరు నెలలో వసూలైన రూ.1.65 లక్షల కోట్లతో పోలిస్తే 7.3 శాతం రాబడి పెరిగింది. జీఎస్టీ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ వాటా రూ.32,836 కోట్లు కాగా.. ఇంటిగ్రేటెడ్ జీఎసటీ రూ.47,783 కోట్లు, స్టేట్ జీఎస్టీ రూ.40,499 కోట్లు, సెస్సు రూ.11,471 కోట్లు. గత నెలలో దేశీయ లావాదేవీల ద్వారా జీఎస్టీ ఆదాయం 8.4 శాతం పెరిగి రూ.1.32 లక్షల కోట్లకు చేరింది. అంతేకాదు దిగుమతులపై విధించిన పన్ను ద్వారా సమకూరిన రాబడి దాదాపు 4 శాతం పెరిగి రూ.44,268 కోట్లకు చేరింది. నవంబరు నెలలో జీఎస్టీ వసూళ్లు 8.5 శాతం వార్షిక వృద్ధితో రూ.1.82 లక్షల కోట్లుగా నమోదయ్యా యి.

# ఫ్రెండ్ విషెస్ చెప్పలేదని.. అయ్యో పాపం, తీవ్ర విషాదం



అనంతపురం: అనంతపురంలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య విషాదాన్ని నింపింది. చిన్న కారణానికే బాలిక ప్రాణాలు తీసుకుంది. నగర శివారులో ఉన్న ప్రైవేట్ జూనియర్ కాలేజీలో న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి.. అయితే అదే కాలేజీలో చదువుతున్న ఇద్దరు బాలికలు స్నేహితులు. అయితే తిప్పమ్మ అనే విద్యార్థిని.. తన స్నేహితురాలు విషెస్ చెప్పలేదనే కారణంతో కాలేజీ హాస్టల్ మెస్‌లో ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. అనంతపురంలో దారుణం జరిగింది. నగర శివారులో ఉన్న ఓ ప్రైవేటు జూనియర్ కాలేజీలో విద్యార్థిని ఆత్మహత్య కలకలం రేపింది. చిన్న కారణానికే ప్రాణాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. స్నేహితురాలు నూతన సంవత్సరం సందర్భంగా విషెస్ చెప్పలేదని ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నట్లు చెబుతున్నారు. విడపనకల్లు మండలం పాల్తూరు చెందిన చిన్నతిప్పమ్మ.. అనంతపురం శివారు బళ్లారిరోడ్డులోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువు తోంది.. అక్కహే కాలేజీ హాస్టల్‌లో ఉంటోంది.తిప్పమ్మకు అదే కాలేజీలో ఫస్టియర్ చదువుతున్న విద్యార్థినితో స్నేహం ఉంది. ఈ ఇద్దరమ్మాయిలు సన్నిహితంగా ఉండేవారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి హాస్టల్‌లో విద్యార్థులు న్యూ ఇయర్ సందర్భంగా వేడుకలు జరుపుకొన్నారు. అయితే తన స్నేహితురాలు.. తనకు శుభాకాంక్షలు చెప్పలేదని.. చిన్నతిప్పమ్మ మనస్తాపానికి గురైంది. బుధవారం తెల్లవారుజా మున కాలేజీ హాస్టల్ మెస్‌లో ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది. తిప్పమ్మ ఉరి వేసుకోవడాన్ని గమనించిన తోటి విద్యార్థులు కాలేజీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు.ఆ తర్వాత కాలేజీ సిబ్బంది కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే అనంతపురం రూరల్ పోలీసులు అక్కడికి చేరుకున్నారు.. ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అయితే విద్యార్థిని తిప్పమ్మ మరణంపై ఆమె కుటుంబసభ్యులు, బంధువులు అనుమానం వ్యక్తం చేశారు.. ఈ క్రమంలో వారంతా కలిసి ఆందోళనకు దిగారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలోని పోస్టుమార్టం గది దగ్గర విద్యార్థి సంఘం నేతలు ధర్నా చేపట్టారు. కాలేజీ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే తిప్పమ్మ ఆత్మహత్య చేసుకుందని ఆరోపిం చారు.. వెంటనే కాలేజీ యాజమా న్యంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కూతురి మరణ ంతో తల్లిదండ్రులు తీవ్ర విషాదంలో ఉన్నారు. ఈ ఘటనకు సంబం ధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.కళ్యాణ దుర్గం ఎర్రనేల వీధిలో మరో వివాహిత ఆత్మహత్య చేసుకుంది. బ్రహ్మసముద్రానికి చెం దిన రెహనాబీకి అనంతపురానికి చెందిన ఖాదర్‌బాషాతో వివాహ మైంది. ఈ దంపతులు నాలుగేళ్ల క్రితం కళ్యాణదుర్గానికి వచ్చి స్థిరపడ్డారు. ఖాదర్ పాలవ్యాన్ డ్రైవర్‌గా, రెహనాబీ పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తున్నారు. రెహనాబీ బుధవారం స్కూల్‌కు వెళ్లారు.. అక్కడ మధ్యాహ్నం వరకు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత ఆమె ఇంటికి వచ్చి ఉరి వేసుకున్నారు.. భర్త గమనించి ఆస్పత్రికి తీసుకెళ్లగా.. ఈలోపే ఆమె చనిపోయారు. పిల్లలు లేరనే మన స్తాపంతోనే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు చెబు తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కళ్యాణదుర్గం టౌన్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి.. ఆమె ఆత్మహత్యకు కారణాల పై ఆరా తీశారు. మృతురాలు రెహనాబీ తండ్రి దాదాపీరా ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీలో న్యూ ఇయర్ కిక్కు.. వామ్మో ఒక్కరోజులో అంత తాగేశారా.. ఆదాయం ఎంతో తెలుసా!



అమరావతి :ఏపీలో ముందుబాబులు 2025కు గ్రాండ్‌గా వెల్కమ్ చెప్పారు. మద్యం ప్రియులు 31వ తేదీ ఒక్కరోజే భారీగా మద్యం తాగేశారు. రాష్ట్రంలో 2024 డిసెంబర్ 22వ తేదీ నుంచి 31 వరకు పది రోజుల్లో భారీగా మద్యం సరఫరా అయ్యింది. రెండు ఆదివారాలు, ఒక క్రిస్మస్ మూడు సెలవు రోజులు మినహా మిగిలిన 7 రోజులు డిపోల నుంచి కోట్ల విలువైన మద్యం సరఫరా చేశారు. డిసెంబర్ 31న దాదాపు రూ.200 కోట్ల మద్యం తాగేశారు.ఆంధ్రప్రదేశ్‌లో న్యూ ఇయర్ కిక్కు కనిపించింది.. 2024కు గుడ్ బై చెబుతూ 2025కు స్వాగతం పలుకుతూ పార్టీలు గట్టిగానే చేసుకున్నట్లుంది. డిసెంబరు 31వ తేదీ ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా మందుబాబులు దాదాపు రూ.200 కోట్ల విలువైన మద్యాన్ని తాగేశారు. వీటిలో 60 లక్షల లిక్కర్ బాటిల్స్ (క్వార్టర్లు), 18 లక్షల బీర్లు ఖాళీ చేసేశారు మందుబాబులు. ఏపీ ప్రభుత్వం మద్యం షాపులు, బార్లు, క్లబ్బుల్లో మరో 2 గంటలపాటు అదనంగా విక్రయాలకు అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాదాపు 14 గంటల పాటూ మద్యం అమ్మకాలు జరగడంతో భారీగా ఆదాయం వచ్చింది. దాదాపు 14 గంటల పాటు మద్యం అమ్మకాలు జరిగితే.. గంటకు సగటున రూ.14.28 కోట్ల లెక్కన మద్యం అమ్మకాలు నిర్వహించారు. గతేడాది రూ.1500కోట్ల విలువైన మద్యం కొనుగోళ్లు జరిగితే.. ఈసారి అందుకు అదనంగా మరో రూ.200 కోట్లు కలుపుకొని రూ.1700కోట్ల విలువైన మద్యం విక్రయాలు కేవలం 7రోజుల్లోనే జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా న్యూ ఇయర్ కోసం మూడు రోజుల ముందే.. అంటే డిసెంబర్ 29నే మద్యం స్టాకును డిపోల నుంచి షాపులకు చేరవేస్తారు. కానీ ఈ ఏడాది మాత్రం అలాకాదు.. డిసెంబరు 30, 31వ తేదీల్లో రూ.331.85 కోట్ల విలువైన మద్యం షాపులకు పంపించారు. వీటిలో 4,10,192 కేసుల ఐఎంఎల్, 1,61,241 కేసుల బీర్లు షాపులకు పంపారు. 31వ తేదీ ఒక్కరోజే 2.50 లక్షల ఐఎంఎల్ కేసులు, 75 వేల బీరు కేసులు అమ్ముడైనట్లు తెలుస్తోంది.దీని విలువ దాదాపు రూ. 200 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. సాధారణ రోజుల్లో మాత్రం రోజుకు రూ.80 కోట్ల విలువైన మద్యాన్ని డిపోల నుంచి షాపులకు తరలించారు. అయితే న్యూ ఇయర్ సందర్భంగా అందుకు రెండు రెట్లు అధికంగా స్టాకును తరలించారు. అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం రాకుండా ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎక్సైజ్ శాఖ 24గంటల తనిఖీలు చేపట్టారు అధకారులు. దీంతో రాష్ట్రంలో డిసెంబర్ 31న మద్యం అమ్మకాలు పెరిగాయని చెబుతున్నారు.మరోవైపు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మద్యం షాపుల యజమానులకు మార్జిన్‌ను 10శాతం నుంచి 14శాతంకు పెంచుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. అయితే నూతన పాలసీ సమయంలో 20శాతం మార్జిన్ వస్తుందని చెప్పారని.. తమకు 20శాతం మార్జిన్ ఇవ్వాలని మద్యం వ్యాపారులు ప్రభుత్వాన్ని కోరారు. అయితే చంద్రబాబు మాత్రం 14శాతం మార్జిన్‌కు ఓకే చెప్పారు. అంతేకాదు రూ.99కే మద్యం అందుబాటులో ఉంచాలని.. అన్ని బ్రాండ్‌లు షాపులు లభ్యమవ్వాలన్నారు. ఇదే క్రమంలో బెల్ట్ షాపులు ప్రోత్సహించినా, అధిక ధరలకు మద్యాన్ని విక్రయిం చినా కఠిన చర్యలు తప్పవని మద్యం షాపులు దక్కించుకున్నవారికి ముఖ్యమంత్రి చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.

# ఏపీలో మరికొందరు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లకు ప్రమోషన్స్.. వెయిటింగ్‌లో ఉన్నవారికి పదోన్నతి

అమరావతి :ఏపీలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లకు పదోన్నతులు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఐదుగురు ఎస్పీ స్థాయి అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం డీఐజీలుగా ప్రమోషన్లు దక్కాయి. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే మరో ఐదుగురు ఐఏఎస్ అధికారులకు కూడా ప్రమోషన్‌లు వచ్చాయి. రెండు రోజుల క్రితం పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లకు పదోన్నతులు దక్కాయి.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో మరికొందరు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లకు ప్రమోషన్లు దక్కాయి. ఐదుగురు ఐఏఎస్ అధికారులకు, ఏడుగురు ఐపీఎస్ అధికారులకు పదోన్నతి దక్కింది. 2012 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు వి.ప్రసన్న వెంకటేష్, వి.విజయరామరాజు, ఎస్.నాగలక్ష్మి, మల్లికార్జున, ఎస్ మంజీర్ జిలానీలకు అదనపు కార్యదర్శులుగా పదోన్నతి పొందారు. ఈ మేరకు ప్రభుత్వం పదోన్నతులకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఈ ఐఏఎస్‌లు అంతా జాయింట్ సెక్రటరీ కేడర్‌లో ఉన్నారు. ప్రస్తుతం బీసీ సంక్షేమ డైరెక్టర్‌గా మల్లికార్జున్, మార్క్‌ఫెడ్ ఎండీగా డా.మంజీర్ జిలానీ, సాంఘిక సంక్షేమ పాఠశాలల సెక్రటరీగా ప్రసన్న వెంకటేష్, పాఠశాల విద్య డైరెక్టర్‌గా వి.విజయరాజు, గుంటూరు కలెక్టర్‌గా ఎస్.నాగలక్ష్మి ఉన్నారు. వీరికి ప్రమోషన్లు దక్కినా సరే.. వీరంతా ఆ స్థానాల్లోనే కొనసాగనున్నారు.ఐపీఎస్‌ల పదోన్నతుల విషయానికి వస్తే.. రవాణా శాఖ కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హాకు ప్రమోషన్ దక్కింది. ఐజీ ర్యాంక్ అధికారిగా ఉన్న మనీష్‌కుమార్ అడిషనల్ డీజీగా పదోన్నతి లభించింది. అలాగే డీఐజీ ర్యాంక్ అధికారి రాజకుమారికి ఐజీగా ప్రమోషన్ వచ్చింది. 2011 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐపీఎస్‌లకు సీనియర్ ఎస్పీ నుంచి డీఐజీలుగా పదోన్నతి దక్కింది. వీరిలో ఫకీరప్ప కాగినెల్లి, డీ సత్యఏసుబాబు, కేకేఎన్ అన్బురాజన్, సీహెచ్ వెంకటప్పల నాయుడు, బాబూజీ అట్టాడలకు డీఐజీల ప్రమోషన్ వచ్చింది. వీరిలో వెంకటప్పలనాయుడు కేంద్ర సర్వీసులో డిప్యుటేషన్‌పై ఉండగా.. ఫక్కీరప్ప ఎస్ఐబీలో ఎస్పీగా పనిచేస్తున్నారు. సత్య ఏసుబాబు, కేకేఎన్ అన్బురాజన్, అట్టాడ బాబూజీలు ప్రస్తుతం వెయిటింగ్‌లో ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన సంవత్సరం తొలి రోజున కీలక ఫైల్‌పై సంతకం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 1,600 మందికి రూ.24 కోట్లు విడుదల కానున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 9,123 మంది బాధితులకు రూ.124.16 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల్ని విడుదల చేశారు.అలాగే ముఖ్యమంత్రి అధికారిక నివాసంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తుతం ఉంటున్న ఉండవల్లి నివాసాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) సురేశ్‌కుమార్ నోటిఫికేషన్ జారీ చేశారు.

# A wish list for 2025



As we reflect on the year that has passed and welcome the new one, let us resolve to make this a year of progress and unityAs we welcome year 2025, the world stands at the cusp of opportunities and challenges. The new year offers a chance to reflect, reset, and reimagine the future. Amidst the advancements and setbacks of recent years, 2025 should be a time for hope, action and collaboration. Here is a wish list for a better world and an earnest appeal to global and Indian leaders to strive for transformative change. The urgency of addressing climate change cannot be overstated. We hope for concrete actions to reduce carbon emissions, promote renewable energy, and protect biodiversity. Let 2025 be the year when words transform into impactful deeds. The pandemic underscored the disparities in healthcare access. A global commitment to equitable healthcare systems, and increased investments in public health are essential. Bridging the digital divide, improving infrastructure and making quality education accessible to marginalised communities should be a universal priority. As AI and other technologies advance, their application should focus on solving pressing global issues—from poverty to climate resilience—rather than exacerbating inequalities.The crises we face are interconnected and so must be our solutions. A concerted effort is required under the UN to bring an end to wars raging in Ukraine and West Asia. The untold misery of Gaza people must end. All involved must work to deescalate tensions and bring about a lasting peace in the region which has seen enough misery and human tragedy. Policies should reflect empathy and foresight, ensuring that no one is left behind. India, with its diversity and potential, holds a unique position in shaping the global future. As we step into 2025, Indian leaders must focus on rural development, job creation and support for small businesses to bridge economic disparities. They should invest in vocational training and innovation to prepare the youth for a competitive global market. Ambitious climate targets must be implemented, alongside enhanced urban planning for sustainable cities and promotion of water and energy conservation. Transparency, accountability and citizen participation must remain central to policy-making, fostering trust and unity. The fringe elements must be brought to mainstream and efforts must be stepped up in places like Manipur to bring about a lasting peace. The government and the citizens alike must work to have a country which is as per the wishes of our Constitution makers—a country which ensures dignity, liberty and freedom for all and no section of society is alienated. The people on the fringe—tribals and dalits need to be given their due and efforts must be made in that direction. The minorities must not feel alienated and targeted. They deserve their due respect and dignity. All religious issues must be settled amicable as per the law. The democratic institutions must be strengthened and parliamentary democracy must work for the people in the right earnest.

# Capitalising on 'China Plus One': Will India step up?

As global trade dynamics shift under Donald Trump's policies, India stands to gain from the move by multinational companies to diversify supply chains beyond China.Releasing a report the 'Trade Watch', on December 25, 2024, NITI Aayog CEO BVR Subrahmanyam has suggested that trade policies under US President-elect Donald Trump could result in a potential economic boom for India, driven by significant trade diversion in global trade. He said 'Whatever Trump has announced so far, which is likely to come up… there are opportunities. We are the man at first slip. The ball is coming in our direction. Whether we hold the catch or drop it is for us to decide. There will be huge disruption, and if we prepare for it, there will be a massive boom due to trade diversion.' This comes after Trump announced additional tariffs on imports from its biggest trading partners - 25 per cent on Canada and Mexico if they fail to check illegal immigration and drug trade. He also announced a general 10 per cent tariff by the US on all imports and a 60 per cent tariff on imports from China. Meanwhile, the US has also announced restrictions on the export of computer chip-making equipment, software, and high-bandwidth memory chips to China. Trump has also threatened to impose 100 per cent tariffs on BRICS (Brazil, Russia, India, China, and South Africa) countries if they try to undermine the US dollar. The US is the biggest importer in the world with a mammoth import valued at US$ 3200 billion during CY 2022. During that year, its import from China alone was US$536.3 billion which works out to 16.7 percent of total goods imports.US goods imports from Canada and Mexico were US$436.6 billion and US$454.8 billion or 13.6 per cent and 14.2 per cent respectively. In sharp contrast, US goods imports from India during 2022 were US$85.5 billion or a meagre 2.6 per cent of its total goods import. Now, if Trump executes his threat of imposing a 60 per cent additional tariff on imports from China, this will lead to an exorbitant increase in the cost of the latter's goods to American consumers thereby rendering them uncompetitive vis-à-vis similar goods



coming from other exporting countries such as India. This should help India capture a big slice of the US import basket currently served by China. This should be possible even if Trump imposes a 10 per cent additional tariff on all its imports including from India. As for Trump's threat to impose 100 per cent tariffs on BRICS countries (India is one of them) in the event of the latter putting into action their so-called 'de-dollarization' plan (De-dollarization is a process of moving away from the world's reliance on the U.S. dollar as the chief reserve currency), this is theoretical.At the 16th summit held on 22–24 October 2024 in Kazan, BRICS leaders, including Russian President Vladimir Putin and Chinese leader Xi Jinping, publicly voiced their commitment to jointly introduce an alternative payment system that wouldn't be dependent on the U.S. dollar. The feasibility of implementing this idea anytime soon is suspect. Second, the US is also hell-bent on taking measures that will undermine the capabilities of China to boost the production of its goods such as electronics (including smartphones), automobiles etc in which it has a comparative advantage. So, it has imposed restrictions on the export of computer chip-making equipment, software, and high-bandwidth memory chips to China.As a result, China not have much surplus to send to the US (and other countries), and India will have more space to boost its export of electronics, automobiles etc.Third, European Union (EU) countries have also imposed tariffs on Chinese EVs (electric vehicles) and solar equipment. Moreover, the multinational companies (MNCs) headquartered in the US and EU countries are shifting their factories away from China, thanks to growing geopolitical uncertainties, the ongoing trade war between the United States and China, cyber-security, and rule-of-law concerns, rising labour costs in China etc. This opens up opportunities as these MNCs can relocate their production bases to India. All of this reinforces a case for 'China Plus One', a potent business strategy that involves diversifying manufacturing and sourcing away from China aimed at reducing the risk of over-reliance on China for manufacturing and sourcing.

**Is India ready to capitalise?**

None other than NITI Aayog's 'Trade Watch' report says that even as many Asian countries such as Vietnam, Thailand, Cambodia, and Malaysia have emerged as bigger beneficiaries of the 'China Plus One' strategy – enabled by factors such as cheaper labour, simplified tax laws, lower tariffs, signing Free Trade Agreements (FTAs) – leading to substantial surge in their exports especially in high-growth sectors, India has lagged. Although India has achieved production gains, they have not significantly contributed to domestic value addition, unlike its peer economies.In India's high-tech sector, while exports surged by 350 per cent between 2017 and 2023, domestic value-added output fell by 18 per cent. In manufacturing, by contrast, during this period, even as domestic value-added grew at 26 per cent, it still trailed behind merchandise export growth of 44 per cent.In electronics, India's share in US imports has grown from 0.2 per cent in 2017 to 2.1 per cent in 2023, courtesy of, the government's push toward high-tech exports. However, competitors like Vietnam, Taiwan, Malaysia, and Thailand dominate, with each holding a substantially higher market share in US electronics imports.An overarching reason behind India 'dropping the catch despite the man at first slip and the ball coming in our direction' is a high-cost domestic environment (this is despite a host of incentives given under the Production Linked Incentive or PLI schemes to industries) which makes our products uncompetitive in the export as well as domestic market. It also explains why our industries demand high protective tariffs and government yields; for instance, it has on the table a proposal for a 25 per cent hike in steel import duties. It is also a major factor behind India's reluctance to join major multilateral trade agreements, such as the Regional Comprehensive Economic Partnership (RCEP) and Comprehensive and Progressive Agreement for Trans-Pacific Partnership (CPTPP) etc which help the country to better integrate into the global economy and benefit from expanded trade opportunities by facilitating access to markets of their member countries duty-free or at close to zero tariffs. Micro, Small & Medium Enterprises (MSMEs) contribute nearly 40 per cent of exports. But, India not being a part of such trade alliances, they are denied an opportunity to boost exports. At the same time, they suffer due to high protective tariffs on the import of basic materials such as steel. A 25 per cent hike in import duties on steel products - asked by the Ministry of Steel - will impart a deadly blow to the MSMEs. There are four major reasons as to why costs in India are high. First, businesses in basic materials and feedstock such as copper, zinc, aluminium, oil and gas, chemicals, petrochemicals etc are natural monopolies enabling them to set high prices. Second, tax rates are pretty high particularly when it comes to petroleum products which are still taxed under the pre-GST regime. By increasing movement costs, these increase the cost of all goods across the board.Third, power tariffs are exorbitant thanks to excessive State controls on power distribution companies. Finally, industries operate in highly interest-rate environments. India can catapult itself to the position of fully leveraging the 'China Plus One' strategy only if it effectively addresses the present high-cost syndrome.

# Empowering Adolescents WITH Spiritual Guidance



We all know that as per the laws of nature, we live our lives through various stages such as infancy, childhood, adolescence, adulthood, and old age. Of these life stages, the most adventurous and interesting stage is adolescence which represents an inner emotional upheaval, a struggle between the eternal human wish to cling to the past and the equally powerful wish to get on with the future. It's indeed a very critical phase in the life of every human being because, in this phase, there is intense growth not only physically but also morally, cognitively, emotionally and intellectually.Hence, in this stage of life, parents elders or peers must provide adolescents with proper guidance, and support and create an environment to facilitate their holistic development. The primary goal of every adolescent is to achieve complete independence, for which they often seek a lot of space and freedom. They start to think more rationally and abstractly as they form their moral code. In the process, they may often become assertive, rebellious, non-conformist, sell-opinionated and aloof. Therefore, they need to be guided and supported with great sensitivity and maturity.To attain a well-integrated maturity, a series of factors need to be addressed for adolescents, like they need to acquire self-certainty, be ready to try out new roles, strive for achievement, acquire a self-identity, balance their rights with responsibilities and identify personal goals and ideals. One should understand that while dealing with the problems of adolescents, one should try and step into the young person's world and treat them with discerning respect rather than suspicion. It always helps when we share their joys and sorrows and genuinely address their questions whilst engaging them in moral and spiritual discipline.It is so unfortunate that in the formative stage of adolescence when children need a strong sense of direction & guidance, there is no source for them to get it. The family is no longer the strong institution it used to be. Hence, under this scenario, adolescents try to find support from other means such as their peer group, TV, internet, books etc.Tempted by the glamour and gloss that is promoted by the media, there is a constant conflict that adolescents go through to measure up to their peer group's values and to cope with the ideals and the reality of life. Unfortunately, in the absence of proper guidance, it is natural that many adolescents are pulled into crime, abuse and drug addiction. While family, educational institutions and social groups do have a major role to play in guiding and supporting adolescents, spirituality lends a deeper and stronger basis for forming a clear identity and value system upon which the edifice of a strong character can be raised.Since spirituality touches on the core goodness of every human being, it is the most potent tool for guiding all sections of society. The process of empowering adolescents begins with the practice of treating them with respect and facilitating their growth in such a way that they can realise their hidden potential. So, instead of looking at them as helpless or ignorant beings who need to be chastised and controlled, spiritual treatment calls for accepting them as potential carriers of higher wisdom, pure values, fresh ideas and skills that need to be channelised in the proper direction. Such a growth process is driven by their inner self, gently guided by wisdom and love rather than a forced development compelled by insecurity, fear and false expectations. Remember! If adolescents are motivated to explore spirituality at their age they will be equipped with excellent powers to cope with any life situation and excel in their chosen roles, thereby living a quality life.

# A turning point in Taliban politics


The assassination of Maulvi Khalil-ur-Rahman Haqqani, a key leader in the Haqqani network, has sent shockwaves across Afghanistan and the regionThe assassination of Maulvi Khalil-ur-Rahman Haqqani, the Taliban's Minister for Refugees and a senior figure in the Haqqani network, has exposed significant fractures within the Taliban leadership and deepened the complexities of regional geopolitics. Claimed by the Islamic State-Khorasan Province (ISKP), the attack not only highlights the Taliban's internal divisions but also reshapes the broader strategic landscape, especially for India.On December 11, 2024, Khalil Haqqani was killed in a high-profile suicide bombing in Kabul. This incident underscored the Taliban's failure to ensure internal security and revealed growing tensions between its Kandahar faction, led by Mullah Haibatullah Akhundzada, and the Haqqani network, headed by Sirajuddin Haqqani. These tensions have been fueled by the Haqqanis' perception of neglect or even sabotage by the Kandahar faction. In response to this crisis, Sirajuddin Haqqani convened an emergency meeting in Gardez with key network leaders to address security breaches and the escalating threat posed by ISKP. This development points to potential fragmentation within the Taliban, which carries significant implications for regional stability and India's security.A fragmented Taliban could destabilize Afghanistan, creating fertile ground for extremist groups like ISKP. This faction's hostility toward both the Taliban and regional actors, including India, raises the specter of increased attacks targeting Indian interests. The resultant instability might also spill over into Pakistan, indirectly affecting India's border security, particularly in Jammu and Kashmir.Another concern lies in the potential strengthening of the Pakistan-Taliban nexus. Pakistan's historical ties to the Haqqani network could enable it to leverage this faction against Indian activities in Afghanistan, including infrastructure and development projects. Such a scenario could escalate cross-border terrorism, particularly in Jammu and Kashmir, and erode India's strategic influence in Afghan istan. Indian investments in key infrastructure projects like the Zaranj-Delaram Highway and the Chabahar Port route may face heightened risks amidst this instability.India also faces an increased terror threat as ISKP may collaborate with groups like Lashkar-e-Taiba (LeT) and Jaish-e-Mohammed (JeM), which are active in Pakistan. Such alliances could intensify attacks on Indian targets, while prolonged conflict in Afghanistan might radicalize vulnerable populations across the reg ion, including within India.Regionally, these developments complicate India's diplomatic landscape. Iran, for instance, might shift its focus to countering Afghan instability, potentially undermining its collaboration with India on projects like Chabahar Port. Similarly, a



stronger Pakistan-Haqqani alliance could align with China's ambitions under the Belt and Road Initiative, further sidelining India in the region. Globally, Pakistan's backing of the Haqqani network provides it with a lever to influence Afghan politics but risks alienating the Kandahar faction and exacerbating internal Taliban conflicts. ISKP's growing power, meanwhile, poses a direct challenge to South Asian security, threatening to destabilize the region and affect India's geopolitical interests. For India, the assassination of Khalil Haqqani signifies a critical moment to recalibrate its approa ch.India must bolster its intelligence capabilities and border security, particularly in sensitive areas like Jammu and Kashmir. Strengthening partnerships with Iran, Central Asia, and Russia could counterbalance Pakistan's influence in Afghanistan. Coordinating with international allies to combat ISKP and other extremist groups will also be vital. Furthermore, India must protect its investments in Afghan istan through global partnerships and maintain diplomatic efforts via multilateral platforms such as the Shanghai Cooperation Organisa tion and the United Nations.The killing of Khalil Haqqani has revealed the fragile balance within the Taliban and underscored the potential for regional destabilization. For India, this evolving scenario demands vigilance, proactive diplomacy, and streng thened security measures to safeguard its interests amid shifting geopolitical realities. For India, the implications are profound, ranging from the potential rise of terrorism to a weakening of its strategic foothold in Afghan istan.The escalating instability could embolden extremist groups like ISKP, Lashkar-e-Taiba, and Jaish-e-Moha mmed, increasing the risk of attacks targeting India. To address these challenges, India must adopt a multipron ged strategy.Enhancing intelligence capabilities, securing its borders, and deepening ties with Iran, Central Asia, and Russia are crucial steps. Engaging multilateral platforms to combat the ISKP threat and protect investments is equally vital. The situation demands vigilance and proactive measures to safeguard India's interests in an increasingly volatile region, ensuring its strategic and security objectives remain intact amidst shifting dynamics.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







## టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో రచ్చ..? ఎట్టకేలకు నోరు విప్పిన గంభీర్..!




ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో టీమిండియా పేలవ ప్రదర్శన నేపథ్యంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా మెల్ బోర్న్ టెస్టులో భారత్ ఓటమి ప్రభావం జట్టు మేనేజ్ మెంట్ తో పాటు డ్రెస్సింగ్ రూమ్ పైనా పడింది. దీంతో డ్రెస్సింగ్ రూమ్ లో జట్టు హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఆటగాళ్లకు క్లాస్ పీకారంటూ చర్చ జరుగుతోంది. దీనిపై రెండు రోజులుగా మౌనంగా ఉన్న గంభీర్.. ఎట్టకేలకు నోరు విప్పాడు.ఆస్ట్రేలియాలో టీమ్ ఇండియా వ్యూహాత్మక తప్పిదాలకు కోచ్ గౌతం గంభీరే కారణమని స్వదేశంలో విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ డ్రెస్సింగ్ రూమ్ లో సైతం ఆటగాళ్లకూ, కోచ్ కూ చెడిందన్న ప్రచారం ఊపందుకుంది. అసలే ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ ను డ్రా చేసుకోవాలంటే తప్పక గెలవాల్సిన సిడ్నీ టెస్టుకు ముందు ఇదంతా టీమ్ లో అశాంతి రేపిందన్న చర్చ జరుగుతోంది. దీనికి ప్రధాన కారణం గంభీరే అన్న ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. దీంతో గంభీర్ స్వయంగా వివరణ ఇచ్చాడు. ఐదో టెస్టు ముందు జరిగే ప్రీమ్యాచ్ ప్రెస్ మీట్లో గంభీర్ దీనిపై క్లారిటీ ఇచ్చాడు.వాస్తవానికి జట్టు డ్రెస్సింగ్ రూమ్ లో చర్చలు బహిరంగం కాకూడదని కోచ్ గౌతం గంభీర్ తెలిపాడు. అయితే భారత ఆటగాళ్లతో తాను నిజాయితీగా కొన్ని చర్చలు జరిపినట్లు మాత్రం అంగీకరించాడు. ఎందుకంటే అంతిమంగా వారి ప్రదర్శన మాత్రమే ఆటగాళ్లను కాపాడుతుందన్నాడు. డ్రెస్సింగ్ రూమ్ లో ఏదో జరిగిపోతోందన్నది కేవలం ప్రచారం మాత్రమేనని, అందులో ఎలాంటి నిజం లేదని గంభీర్ తేల్చిచెప్పేశాడు.నిజాయితీపరులు డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండే వరకు భారత క్రికెట్ సురక్షితంగా ఉంటుందంటూ గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. మిమ్మల్ని డ్రెస్సింగ్ రూమ్‌లో ఉంచే ఏకైక విషయం పనితీరే అంటూ క్రికెటర్లకు సూచించాడు. జట్టుకు భావజాలం అనేది ముఖ్యమని, జట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆడాల్సిందేనని తేల్చిచెప్పేశాడు. ప్రస్తుతానికి సిడ్నీ టెస్టు గెలవడం మినహా మరో ఆలోచన లేదన్నాడు. మొత్తం మీద తాను సీనియర్లు రోహిత్, విరాట్ కోహ్లితో టెస్ట్ మ్యాచ్‌లను ఎలా గెలవాలనే వ్యూహాల గురించి తప్ప ఎలాంటి చర్చలు చేయలేదని గంభీర్ క్లారిటీ ఇచ్చాడు.

## టీమిండియా బిగ్ షాక్: సిరీస్ డిసైడర్‌కు స్టార్ ప్లేయర్ దూరం





బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరుగుతోన్న అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్- వరుస పరా జయాలను ఎదు ర్కొంటోంది. ఇప్పటివరకు జరిగిన నాలుగు మ్యాచ్‌లల్లో 2-1తో వెనుకంజలో ఉంది. ప్రత్యేకించి- మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్స్‌లో ముగిసిన నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో అవమానకర ఓటమిని చవి చూడాల్సొచ్చింది.ఈ బీజీటీ సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది టీమిండియా. రెండో మ్యాచ్‌లో ఓడిపోయింది. మూడో టెస్ట్ డ్రాగా ముగియగా.. నాలుగో దాంట్లో మళ్లీ పాత పాటే పాడింది. పరాజయాలకు అలవాటు పడ్డామనే విషయాన్ని బహిర్గతం చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. వంటి కొమ్ములు తిరిగిన బ్యాటర్లు సైతం మట్టికరిచారీ గేమ్‌లో.ఈ పరిస్థితుల మధ్య చివరిదైన అయిదో టెస్ట్ మ్యాచ్ కోసం సన్నద్ధమౌతోంది భారత్. జనవరి 3వ తేదీన ఆరంభం కానుందీ గేమ్. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ దీనికి వేదిక. ఇందులో గెలిస్తే గానీ సిరీస్ సమం కాదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ మ్యాచ్‌లో భారత్ విజయకేతనం ఎగురవేస్తుందనుకోవడం అత్యాశే అవుతుంది.ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలనే పట్టుదలతో ఉంది టీమిండియా. మెల్‌బోర్న్ నుంచి ఇప్పటికే సిడ్నీకి చేరుకుంది జట్టు. నెట్ సెషన్స్‌లో పాల్గొంటోంది. సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్‌లో ముమ్మరంగా ప్రాక్టీస్ సాగిస్తోంది. జట్టు ప్లేయర్లందరూ అందుబాటులో ఉన్నారు. కఠోరంగా శ్రమిస్తోన్నారు.ఈ పరిస్థితుల్లో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. ఫాస్ట్ బౌలర్ ఆకాష్ దీప్ దూరం అయ్యాడు. వెన్ను నొప్పితో అతను బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడించాడు. బ్యాక్ ఇంజ్యూరీ వల్ల ఆకాష్ దీప్ అయిదో టెస్ట్ ఆడట్లేదని వెల్లడించాడు.గత ఏడాది ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌తో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు ఆకాష్ దీప్. ఇప్పటివరకు ఏడు మ్యాచ్‌లు ఆడాడు. 3.59 ఎకానమీతో 15 వికెట్లు పడగొట్టాడు. 10 ఇన్నింగ్‌లల్లో 49.40 స్ట్రైక్ రేట్‌తో 83 పరుగులు చేశాడు. బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో సత్తా చాటుతున్నాడు ఆకాష్ దీప్. ఈ సిరీస్‌లో రెండు మ్యాచ్‌లల్లో అయిదు వికెట్లు నేలకూల్చాడు.ఈ అయిదింట్లో గబ్బాలో మూడు, మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్స్‌లో జరిగిన నాలుగోదైన బాక్సింగ్ డే టెస్ట్‌లో రెండు వికెట్లు తీసుకున్నాడు. ఫాస్ట్ బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌కు తోడుగా పర్‌ఫెక్ట్ బంతులను సంధిస్తూ బ్యాటర్లను ఇబ్బంది పెడుతూ వస్తోన్నాడు. సిరీస్ డిసైడర్ అయిన అయిదో టెస్ట్‌కు దూరం కావడం ఇబ్బందికరంగా మారినట్టే.

# బేబీ ప్రేమ మేఘాలు.. మళ్లీ ఇలా..!



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య నటించిన బేబీ సినిమా సూపర్ హిట్ అయ్యింది. లవ్ స్టోరీతో వచ్చినా సరే ఇప్పటి జనరేషన్ కి తగినట్టుగా ఈ సినిమా ఉంది. సాయి రాజేష్ డైరెక్ట్ చేసిన ఈ సినిమాను మాస్ మూవీ మేకర్స్ లో ఎస్.కె.ఎన్ నిర్మించారు. సినిమాకు మ్యూజిక్ కూడా బాగా హెల్ప్ అవ్వడంతో సెన్సేషనల్ హిట్ అందుకుంది. ఐతే ఈ సినిమాతో ఆనంద్, వైష్ణవి చైతన్యల జోడీ కూడా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. బేబీ జోడీ మళ్లీ జత కట్టి సినిమా చేస్తే చూడాలని ఆడియన్స్ కోరుతున్నారు.అందుకే వాళ్లిద్దరితో ఒక క్రేజీ మూవీ ప్లాన్ చేస్తున్నారు సితార ఎంటర్టైన్మెంట్స్. ఈ మధ్య వరుస సినిమాలతో సితార బ్యానర్ అదరగొట్టేస్తుంది. ఓ పక్క స్టార్స్ తో సినిమాలు చేస్తూనే మరోపక్క మీడియం రేంజ్ సినిమాలు చేస్తున్నారు. ఆనంద్, వైష్ణవి చైతన్య కలిసి రెండో సినిమా చేయబోతున్నారని తెలుస్తుంది. ఈ సినిమాను చనైంటీస్ వెబ్ సీరీస్ డైరెక్ట్ చేసిన ఆదిత్య హాసన్ డైరెక్ట్ చేస్తారని తెలుస్తుంది.ఆల్రెడీ కథా చర్చలు ముగిసిన ఈ సినిమా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్తుందని టాక్. ఈ సినిమాకు ఓ రెండు ప్రేమ మేఘాలిలా టైటిల్ ని పెట్టాలని చూస్తున్నారు. బేబీ లో ఓ రెండు ప్రేమ మేఘాలిలా సాంగ్ సూపర్ హిట్ కాగా ఇప్పుడు ఆ టైటిల్ తోనే వాళ్ళిద్దరు కలిసి సినిమా చేయనున్నారు. బేబీ హిట్ కాంబో రిపీట్ చేస్తున్నారు కాబట్టి ఈ సినిమా ఫలితం కూడా అదే రేంజ్ లో వస్తుందని ఆడియన్స్ భావిస్తున్నారు.ఆనంద్ దేవరకొండకు బేబీ హిట్ కెరీర్ కు మంచి బూస్టింగ్ ఇచ్చినా మళ్లీ ఆ తర్వాత ట్రాక్ తప్పుతున్నాడు. ప్రస్తుతం అతని సినిమాలు రెండు సెట్స్ మీద ఉన్నాయి. ఐతే చనైంటీస్ తో సూపర్ హిట్ అందుకుని డైరెక్ట్ గా తన మార్క్ చూపించిన ఆదిత్య హాసన్ ప్రేమలు తెలుగు వెర్షన్ రైటర్ గా కూడా పేరు తెచ్చుకున్నాడు కాబట్టి తప్పకుండా ఈ కాంబినేషన్ ఒక సూపర్ హిట్ సినిమా అందిస్తుందని చెప్పొచ్చు. మరి బేబీ కాంబో సినిమా ఈసారి ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందో చూడాలి. ఓ రెండు ప్రేమ మేఘాలిలా సినిమాకు కూడా మ్యూజిక్ విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నట్టు తెలుస్తుంది.ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య నటించిన బేబీ సినిమా సూపర్ హిట్ అయ్యింది. లవ్ స్టోరీతో వచ్చినా సరే ఇప్పటి జనరేషన్ కి తగినట్టుగా ఈ సినిమా ఉంది. సాయి రాజేష్ డైరెక్ట్ చేసిన ఈ సినిమాను మాస్ మూవీ మేకర్స్ లో ఎస్.కె.ఎన్ నిర్మించారు. సినిమాకు మ్యూజిక్ కూడా బాగా హెల్ప్ అవ్వడంతో సెన్సేషనల్ హిట్ అందుకుంది. ఐతే ఈ సినిమాతో ఆనంద్, వైష్ణవి చైతన్యల జోడీ కూడా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. బేబీ జోడీ మళ్లీ జత కట్టి సినిమా చేస్తే చూడాలని ఆడియన్స్ కోరుతున్నారు.అందుకే వాళ్లిద్దరితో ఒక క్రేజీ మూవీ ప్లాన్ చేస్తున్నారు సితార ఎంటర్టైన్మెంట్స్. ఈమధ్య వరుస సినిమాలతో సితార బ్యానర్ అదరగొట్టేస్తుంది. ఓ పక్క స్టార్స్ తో సినిమాలు చేస్తూనే మరోపక్క మీడియం రేంజ్ సినిమాలు చేస్తున్నారు. ఆనంద్, వైష్ణవి చైతన్య కలిసి రెండో సినిమా చేయబోతున్నారని తెలుస్తుంది. ఈ సినిమాను చనైంటీస్ వెబ్ సీరీస్ డైరెక్ట్ చేసిన ఆదిత్య హాసన్ డైరెక్ట్ చేస్తారని తెలుస్తుంది.ఆల్రెడీ కథా చర్చలు ముగిసిన ఈ సినిమా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్తుందని టాక్. ఈ సినిమాకు ఓ రెండు ప్రేమ మేఘాలిలా టైటిల్ ని పెట్టాలని చూస్తున్నారు. బేబీ లో ఓ రెండు ప్రేమ మేఘాలిలా సాంగ్ సూపర్ హిట్ కాగా ఇప్పుడు ఆ టైటిల్ తోనే వాళ్ళిద్దరు కలిసి సినిమా చేయనున్నారు. బేబీ హిట్ కాంబో రిపీట్ చేస్తున్నారు కాబట్టి ఈ సినిమా ఫలితం కూడా అదే రేంజ్ లో వస్తుందని ఆడియన్స్ భావిస్తున్నారు.ఆనంద్ దేవరకొండకు బేబీ హిట్ కెరీర్ కు మంచి బూస్టింగ్ ఇచ్చినా మళ్లీ ఆ తర్వాత ట్రాక్ తప్పుతున్నాడు. ప్రస్తుతం అతని సినిమాలు రెండు సెట్స్ మీద ఉన్నాయి. ఐతే చనైంటీస్ తో సూపర్ హిట్ అందుకుని డైరెక్ట్ గా తన మార్క్ చూపించిన ఆదిత్య హాసన్ ప్రేమలు తెలుగు వెర్షన్ రైటర్ గా కూడా పేరు తెచ్చుకున్నాడు కాబట్టి తప్పకుండా ఈ కాంబినేషన్ ఒక సూపర్ హిట్ సినిమా అందిస్తుందని చెప్పొచ్చు. మరి బేబీ కాంబో సినిమా ఈసారి ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందో చూడాలి. ఓ రెండు ప్రేమ మేఘాలిలా సినిమాకు కూడా మ్యూజిక్ విషయంలో చాలా కేర్ తీసుకుంటున్నట్టు తెలుస్తుంది.

# టిల్లు గాని 'జాక్' ఎక్కడున్నాడు?




తెలుగు సినిమా ఇండస్ట్రీలో సిద్దు జొన్నలగడ్డ అడుగు పెట్టిన దశాబ్ద కాలం తర్వాత కెరీర్ ఊపందుకుంది. అప్పట్లో గుంటూరు టాకీస్ అంటూ ఒక సినిమా వచ్చింది. కానీ ఆ సినిమాతో సిద్దుకు మంచి పేరు రాలేదు. నటుడిగా డీజే టిల్లు సినిమా సిద్దుకి టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న ఆ సినిమా తర్వాత బ్యాక్ టు బ్యాక్ పెద్ద సినిమాలను ఆయన చేస్తున్నాడు. టిల్లు స్క్వేర్ సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న సిద్దు నుంచి మరింత స్పీడ్‌గా సినిమాలను ప్రేక్షకులు ఆశిస్తున్నారు. కానీ ఆయన మాత్రం చాలా స్లోగా సినిమాలను చేస్తూ ఏడాదికి ఒకటి రెండు అన్నట్లుగా చేస్తున్నాడు.సిద్దు ప్రస్తుతం మూడు సినిమాల్లో నటిస్తున్నారు. అందులో ఒకటి బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్న జాక్ సినిమా ఒకటి అనే విషయం తెల్సిందే. ఈ సినిమా గురించి ఏడాది కాలంగా వార్తలు వస్తూనే ఉన్నాయి. 2024 మొత్తం ఊరించిన జాక్ సినిమా కనీసం 2025లో అయినా వస్తుందా అంటూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కొత్త సంవత్సరం కానుకగా జాక్ అప్డేట్‌ను ఇచ్చారు. షూటింగ్ ముగింపు దశకు వచ్చిందని చిత్ర యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించారు. అతి త్వరలోనే సినిమాను ముగించి విడుదలకు రెడీ చేస్తామని చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా ప్రకటన రావడంతో సిద్దు ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇన్నాళ్లు సమ్మర్ 2025లో జాక్ సినిమా విడుదల అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం జాక్‌ను కచ్చితంగా ఏప్రిల్ 10, 2025న విడుదల చేయబోతున్నారు. సినిమాలో సిద్దు జొన్నలగడ్డ విభిన్నంగా కనిపించబోతున్నాడని ఇటీవల విడుదల అయిన పోస్టర్స్‌ను చూస్తే అర్థం అవుతోంది. విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో జనవరి లేదా ఫిబ్రవరి వరకు సినిమా షూటింగ్‌కు గుమ్మడి కాయ కొట్టే విధంగా ప్లాన్ చేస్తున్నారు. అందుకు సంబంధించి దాదాపుగా ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. చిత్ర యూనిట్ సభ్యులు అంతా ఈ రెండు నెలలు పూర్తి స్థాయిలో వర్క్ చేయబోతున్నారు.ఈ సినిమాలో సిద్దుకు జోడీగా బేబీ ఫేం వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటిస్తోంది. బొమ్మరిల్లు వంటి బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న దర్శకుడు భాస్కర్ ఈ మధ్య కాలంలో ఫామ్‌లో లేడు. ఈతరం ప్రేక్షకుల అభిరుచిని ఆయన అందుకోవడం లేదు అంటూ విమర్శలు ఎదుర్కొంటున్నాడు. ఇలాంటి సమయంలో జాక్ సినిమాను ఎలా రూపొందించాడు అనేది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సమ్మర్‌లో చాలా సినిమాలు విడుదలకు రెడీ అవుతున్నాయి. వాటి నుంచి జాక్ ఏ మేరకు పోటీని ఎదుర్కోవాల్సి వస్తుంది, ఎంత వరకు నిలుస్తుంది అనేది కూడా ఆసక్తికర అంశం.



# మహేష్ రెమ్యునరేషన్ జీరో?

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో పాన్ వరల్డ్ చిత్రంగా తెరకెక్కనున్న '%ఋూవీదీ%29' ఈ రోజు గ్రాండ్ గా లాంచ్ అవుతోంది. అల్యూమినియం ఫ్యాక్టరీలో ఈ మూవీ షూటింగ్ ప్రారంభించబోతున్నట్లు తెలుస్తోంది. వరల్డ్ అడ్వాంచర్ ట్రావెలర్ గా ఈ చిత్రంలో సూపర్ స్టార్ మహేష్ బాబు కనిపించబోతున్నారు. ఇప్పటికే లొకేషన్స్ కూడా ఫైనల్ చేసిన జక్కన్న రెగ్యులర్ షూటింగ్ కి ఏర్పాట్లు చేసేశారు.సుమారు 1000 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో తెరకెక్కించబోతున్నారు. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని జక్కన్న సిద్ధం చేయబోతున్నారంట. ప్రొడక్షన్ లోకి వెళ్లిన తర్వాత ఇంకా బడ్జెట్ పెరగొచ్చని భావిస్తున్నారు.భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న నేపథ్యంలో ఈ సినిమా నిర్మాణంలో హాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ భాగం కాబోతోందని సమాచారం.అయితే అదెవరు అనేది తెలియాల్సి ఉంది. సినిమాని ఇంటర్నేషనల్ మార్కెట్ లోకి తీసుకొని వెళ్ళడానికి జక్కన్న వారిని రంగంలోకి దించారని అనుకుంటున్నారు. కెఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా కోసం మహేష్ బాబుకి ఎంత రెమ్యునరేషన్ అయిన ఇవ్వడానికి అయిన నిర్మాత సిద్ధంగా ఉన్నారు. కానీ మహేష్ బాబు మాత్రం ఈ రెండు పార్ట్స్ కూడా అస్సలు రెమ్యునరేషన్ తీసుకోకుండానే చేయబోతున్నారంట.1000 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతోన్న సినిమా కాబట్టి ఈ సినిమా రెమ్యునరేషన్ బదులు లాభాల్లో వాటా తీసుకుంటానని మహేష్ బాబు చెప్పారని సమాచారం. రాజమౌళి కూడా రెమ్యునరేషన్ కాకుండా లాభాల్లో వాటానే తీసుకోబోతున్నారు. లాభాల్లో 25 శాతం వాటిని మహేష్ బాబు, రాజమౌళికి ఇవ్వడానికి నిర్మాత అంగీకరించారన టాక్. దీంతో వీరి రెమ్యునరేషన్ కూడా మూవీ కోసమే ఖర్చు చేయబోతున్నారు.ఈ సినిమాని అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేయడానికి ఒక హాలీవుడ్ డైరెక్టర్ కూడా ముందుకొచ్చినట్లు టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఈ చిత్రంలో మహేష్ బాబుకి జోడీగా ఇండియన్ హాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా కన్ఫర్మ్ అయ్యిందంట. అలాగే విలన్ గా పృథ్వీరాజ్ సుకుమారన్ ని ఫైనల్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. భారీ పాన్ ఇండియాతో పాటు హాలీవుడ్ యాక్టర్స్ కూడా ఈ చిత్రంలో నటించబోతున్నట్లు సమాచారం.వరల్డ్ వైడ్ గా వీలైనన్ని ఎక్కువ భాషలలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేసే ప్లానింగ్ చేస్తున్నారంట. ఇక SSMB29' మొదటి పార్ట్ 2027లో రిలీజ్ చేస్తారని తెలుస్తోంది. ఇక రెండో భాగం 2029లో రిలీజ్ అవుతుందని అనుకుంటున్నారు. ఈ సినిమ అఫీషియల్ ప్రారంభోత్సవం కోసం చాలా మంది వెయిట్ చేస్తున్నారు. అలాగే మూవీలో లీడ్ పాత్రలలో ఎవరు నటించబోతున్నారు తెలుసుకోవాలనే క్యూరియాసిటీతో చూస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM